ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఉదయం **

విజయవాడ
గురువారం
7-12-1978

ANDHRA PATRIKA
Regd. H/ VJ No 49

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

సంపుటం : 65
సంచిక : 242
పేజీలు : 6
వెల : 30 పైసలు

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ప్రకటన
నాటి తేది 16-11-78న ప్రారంభింపబడిన లక్కీ గ్రూపులో అధిక సంఖ్యలో సభ్యులకు, చేర్చబడిన మీరంతట్లను మా పృతజ్ఞతలు. ఒకేసారి 28 చెల్లింపులో రు 25లు డ్యాంక్యాష్ పద్ధతి పొందగల యీ స్కీముకు ఏజంట్లు కావలయును.
వివరములకు :
రామచంద్ర ఎకానమీ అండ్ ఫైనాన్స్,
బ్రాడ్ పేట రామస్వామి బిల్డింగ్ వీధి,
డోర్ నం. 146. గుంటూరు.

సభా హక్కుల ఉల్లంఘనకు శ్రీమతి గాంధీకి విధించవలసిన శిక్ష

నేడే లోక్‌సభలో పెక్కు తీర్మానాల ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబరు 6 : పార్లమెంటు దిక్కరించిన తీవ్రమైన నేరానికిగాను మాజీ ప్రధాని కాంగ్రెసు (ఐ) పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు అయిన శ్రీమతి ఇందిరాగాంధీ రేపు లోక్‌సభలో అధికారణము ఎదుర్కొనవలసి రావడం ఇదే ప్రథమం.

శ్రీమతి ఇందిరాగాంధి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు తమకుమారుడు శ్రీ సంజయ్ గాంధీ మారుతిమోటర్ కోసం లైసెన్సు నిబంధనలను ఉల్లంఘించి యంత్రసామగ్రిని దిగుమతి చేయగా, ఈ సమాచారం పార్లమెంటుకు తెలియనరకుండా వుండేందుకు పదుగురు ప్రభుత్వాధికారులపై చర్య తీసుకున్న నేరానికి శ్రీమతి గాంధికి తగిన శిక్ష విధించాలని సభాహక్కుల సంఘం సిఫారసు చేసింది. ఈ సిఫారసులోక్ సభ అజెండాలో చేర్చబడింది.

చిన్నకారును స్థానికంగా మనదేశంలో ఉత్పత్తి చేయడానికి లైసెన్సు ఇవ్వడం జరిగింది.

దీనికి సంబంధించిన సమాచారాన్నితెలుపవలసిందిగా మార్క్సిస్టు సభ్యుడు శ్రీ జ్యోతిర్మయిబోసు 1975 ఏప్రిల్‌లో పార్లమెంటులో అడిగారు. శ్రీమతిగాంధి ఈ వ్యవహారంలో సభాహక్కులను ఉల్లంఘించినందున ప్రస్తుత శీతాకాల సమావేశం ముగిసే వరకు కటిన జైలుశిక్ష విధించాలని, అంతే గాక 1982లో లోక్‌సభ గడువు పూర్తి అయ్యేంత వరకు ఆమెను సభ నుంచి బహిష్కరించాలని సభవారిని కోరుతూ శ్రీ బోసు రేపు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించనున్నారు.

శ్రీమతిగాంధి 19మాసాలక్రితం రాయ్‌బరేలిలో వోడిపోయిన తర్వాత గత నెలలో చిక్‌మగలూరు ఉపఎన్నికలో, లోక్‌సభకు గెలిచారు.

శ్రీమతి ఇందిరాగాంధిని శిక్షించాలనికోరే తీర్మానాన్ని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ రేపు పార్లమెంటులో ప్రతిపాదించాలని నేడు జనతా పార్లమెంటరీపార్టీ కార్యవర్గంలో సభ్యులు శ్రీ దేశాయ్‌ను కోరారు.

శ్రీ జ్యోతిర్మయిబోసు తీర్మానానికి ప్రత్యామ్నాయంగా శ్రీ దేశాయ్ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగలరని తెలుస్తోంది.

లోగడ 1951లో ఒక సభ్యుని సభనుంచి బహిష్కరించే తీర్మానాన్ని ఆ నాటి ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూయే స్వయంగా ప్రతిపాదించారు.

శ్రీ బోసు తీర్మానానికి ప్రత్యామ్నాయంగా 15 తీర్మానాలు సభ్యులకు నేడు పంచిపెట్టబడినవి.

ఉభయ కాంగ్రెసుల ఐక్యతను కోరురించారని, ప్రస్తుత సందర్భంలో నేరాలు తీవ్రమైనవేగాక, ప్రధాన మంత్రితోటంటే అత్యున్నతదానిని నిర్వహించిన వ్యక్తి ఈ తీవ్రనేరాలు చేశారని సభ్యులు చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ సమస్యపై లోక్‌సభ సెక్రటేరియట్ సుమారు పన్నెండుమంది సభ్యులు తమ తీర్మానాలు అందజేసినట్లు తెలుస్తోంది. వీరిలో శ్రీయుతులు హెచ్. వి. కామత్, సుబ్రహ్మణ్యస్వామి, డాక్టర్ లక్ష్మీనారాయణ్‌పాండే, దిలీప్ చక్రవర్తి, ఉగ్రసేన్ (జనతా పార్టీ సభ్యులు), కె. లక్కప్ప[కాం]జ్యోతిర్మయి బోసు)మార్క్సిస్టు).

సభవారు ఆమోదించే విధంగా శ్రీమతి ఇందిరాగాంధి క్షమాపణ చెప్పే వరకు ఆమెను సస్పెండ్ చేయాలని శ్రీ కామత్ తన తీర్మానంలో కోరినట్లు తెలుస్తోంది.

శ్రీమతిగాంధిని సభ నుంచి బహిష్కరించాలని, లేదా జైలుశిక్ష విధించాలని మిగతా జనతా సభ్యులు తమ తీర్మానాలలో కోరినట్లు తెలుస్తోంది.

శ్రీమతిగాంధిపై ఎటువంటి చర్యకూ తీసుకోవలసిరాలేదని శ్రీ లక్కప్ప (కాం)తమ తీర్మానంలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

లోక్‌సభ శీతాకాల సమావేశం ముగిసే వరకు శ్రీమతిగాంధికి కటినజైలుశిక్షవిధించాలని, ఆమెను సభనుంచి బహిష్కరించాలని శ్రీ జ్యోతిర్మయిబోసు తమ తీర్మానంలో కోరినట్లు తెలిసింది.



రాజ్యసభలో శ్రీ బర్నాలా హామీ

రైతులనుండి నేరుగా పంట కొనుగోలు: రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సహాయం

న్యూఢిల్లీ, డిసంబరు 6 : రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్యాన్నిరైతులనుండి నరసరి కొనుగోలు చేయడానికి కేంద్రం సహకారమిస్తుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. ఎస్. బర్నాలా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎ. బి. కులకర్ణి, తదితరులు వేసిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ బర్నాలా రైతులనుండి నూటిగా ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుకూలమని, అయితే ఈ పథకాన్ని చేపట్టే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదని, కేంద్రం కేవలం సహకార మిస్తగలదని అన్నారు.

ఈ సందర్భంగా ఆయన, కొనుగోలు చేసే రంగంలో భారత ఆహార సంస్థ, ప్రతి సంస్థ తదితరాలు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు.

ఉత్పత్తి వ్యయాలు పరిశీలించిన తర్వాతనే మద్దతు ధర నిర్ణయించ జరుగుతున్నదని, మద్దతు ధర భర్చుల మొత్తానికి లగ్గకుండా చూడాలనేది కేంద్రం ప్రయత్నమని ఆయన చెప్పారు.

వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ భాను ప్రతాప్‌సింగ్ నేడు రాజ్యసభలో శ్రీ ఎస్. పి. చంగల్రాయనాయుడు ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ సంవత్సరం వరదలవల్ల 2.4 లక్షల టన్నుల గోధుమ దెబ్బ తిన్నదని తెలియజేశారు.

దెబ్బతిన్న గోధుమ విత్తనాలు సొమ్ము చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ పని అంతా పూర్తయిన తర్వాతనే ఎంత గోధుమ పూర్తిగా నిరర్థకమైనది తేలదన్నారు శ్రీ సింగ్.

తమ లిఖిత సమాధానంలో శ్రీ సింగ్ ఈ సంవత్సరం నవంబరు 1 నాటికి భారత ఆహార సంస్థవద్ద 77 లక్షల టన్నుల గోధుమ నిల్వ ఉన్నదని ఆయన తెలియజేశారు.

పెక్కు వ్యాపార పంటలకు కనీస మద్దతుధరల నిర్ణయం

పత్తి, జనుము, వేరుశనగ, సోయాచిక్కుడు, ప్రొద్దు తిరుగుడు గింజలు,ఆవాలు ముప్పైగు పెక్కు పంటలకు ప్రభుత్వంనిచ్చే కనీసం మద్దతు ధరలు నిర్ణయించడం జరిగిందని వాని ధరల పరిస్థితి శ్రద్ధగా పరిశీలింపబడుతున్నదని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ బర్నాలా శ్రీ ఎ. బి. కులకర్ణి ప్రశ్నకు సమాధానంగా రాజ్యసభలో నేడు తెలియజేశారు. రైతుల ప్రయోజనాల రక్షణ ప్రభుత్వం సముచిత చర్యలు తీసుకొనగలదని కూడా శ్రీ బర్నాలాచెప్పారు.

ఉత్పత్తి పెరిగినందువల్ల వ్యాపారపంటల ధరలు పడి పోతున్నాయా అని, ప్రభుత్వం అట్టి పంటలకు మద్దతు ధరలను నిర్ణయించ దలుస్తున్నదా అని శ్రీ కులకర్ణి ప్రశ్నించారు.

తమ సమాధానంలో శ్రీ బర్నాలా ఇది వరకే కనీస మద్దతు ధరల నిర్ణయం జరిగిందని, ప్రతి ఏడూ చౌరకు కొనుగోలు ధర కూడా నిర్ణయింపబడుతున్నదని అన్నారు.

1976—77 లో పాల్గొతే ఈ ఏడు ప్రధాన ఆహార పంటల ఉత్పత్తి పెరగలేదని, వ్యాపార పంటల ధరలలో మాత్రం పలు కారణాల వల్ల ధరల హెచ్చు తగ్గులు సంభవించాయని శ్రీ బర్నాలా వివరించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో 15 కోట్ల హెక్టారుల అదనపు భూమిలో సాగు

ఆరవ పణాళికాకాలం [1978—83] ముగిసే నాటికి దేశంలో 150 లక్షలహెక్టారుల అదనపు భూమి అధిక దిగుబడి వరి, గోధుమ, మొక్క జొన్న, జొన్న, రాగి సాగు పరిధిలోకి వస్తుందని శ్రీ బర్నాలా రాజ్యసభలో శ్రీ డి. ఎస్. ద్వివేది ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఉత్పత్తి పెరుగుదల అనేది కేవలం విత్తనం మీదనే గాక సముచితంగా నీటిపారుదల, ఎరువుల వాడకం మున్నగు పలుఅంశాల పై ఆధారపడి ఉంటుందని కూడా శ్రీ బర్నాలా అన్నారు.

లోక్‌సభలో కలకలం సృష్టించిన ఫెర్నాండెజ్

న్యూఢిల్లీ, డిసెంబరు 6: అమమంత్రిత్వ శాఖకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానమివ్వడానికి పరిశ్రమల శాఖమంత్రి శ్రీజార్జి ఫెర్నాండెజ్ నేడు లోక్‌సభలో ప్రవేశించినప్పుడు కొద్దిగా కలకలం చెలరేగింది.

శ్రీ ఫెర్నాండెజ్ తన మంత్రిపదవికి రాజీనామా చేశారనే వార్తలు కొద్ది లోజులుగా ప్రచారంలో వున్నాయి.

శ్రీ ఫెర్నాండెజ్ సభలోనికి వచ్చి ప్రధాన మంత్రివేపుచూసి చిరునవ్వుతో ఆయనను పలకరించి కూర్చున్నప్పుడు సభ్యులు గుసగుసలు విన్పించాయి.

రాష్ట్రంలో లోక్‌సభ, అసెంబ్లీ ఉపఎన్నికలకు ఈ 8న జనతా అభ్యర్థుల పేర్లు వెల్లడి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, డిశంబరు 6 : రాష్ట్రంలో రాబోయే పార్లమెంటు, శాసనసభ ఉపఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయానికి ఎనిమిది మంది పేర్లను రాష్ట్ర జనతాపార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు సిఫారసు చేసినట్లు రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న నేడు వెల్లడించారు.

కేంద్ర పార్లమెంటరీ బోర్డు యీ నెల 8వ తేదీన అభ్యర్థుల పేర్లను ప్రకటించగలదని శ్రీ లచ్చన్న ఇక్కడ పత్రికా సమావేశంలో తెలియజేశారు.

నికిందరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానికి శ్రీయుతులు వై. జగన్నాథశాస్త్రి, చింతయ్య, ఎ. హరేంద్ర, సితల్‌సింగ్‌లస్కరీ, సయ్యద్‌హసన్, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ పేర్లను, సిద్దిపేట నియోజకవర్గానికి శ్రీ కోట పున్నయ్య పేరును సిఫారసు చేశారని, ఆయన చెప్పారు. సత్తుపల్లి శాసనసభ నియోజకవర్గానికి శ్రీ ఉపేంద్ర పేరును సిఫారసు చేశారని, నిడుమోలు నియోజకవర్గంలో మార్క్సిస్టు అభ్యర్థిని బలపరచగలమనీ ఆయన తెలిపారు.

ధాన్యం ధర నిర్ణయంలో అన్యాయం జరిగిందనీ శ్రీ లచ్చన్న అంటూ పారిశ్రామికి ఉత్పత్తులకు పెట్టుబడుల ప్రకారం ధర నిర్ణయిస్తారనీ, అదే విధంగా వ్యవసాయోత్పత్తులకు కూడా ధర నిర్ణయించాలనీ సూచించారు.

మేలు రకం ధాన్యం కొనుగోలులో కూడా భారత ఆహార సంస్థ కోత విధిస్తోందని ఆయన అన్నారు. ఈ విషయంపై తమ పార్టీ తరపున జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణహెగ్డే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి ఒక విజ్ఞప్తిని పంపారనీ, అవసరమయితే ఈ విషయాన్ని ప్రధానమంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్తామనీ గట్టిగా కోరామనీ, ఆయన అన్నారు.

ధాన్యానికి నిర్ణయించబడిన ధరకు మించి హెచ్చు సొమ్మును చెల్లించాలంటూ కేంద్రం ఆంక్ష విధించినప్పటికీ కర్ణాటక ప్రభుత్వం రైతులకు అదనంగా చెల్లిస్తోందనీ, ఈ రాష్ట్రప్రభుత్వం ఆ విధంగా ఎందుకు చెల్లించరాదనీ శ్రీ లచ్చన్న ప్రశ్నించారు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల రాష్ట్ర స్థాయి సమావేశం జనవరి చివరలో జరుగుతుందని ఆయన చెప్పారు. వెనుకబడిన తరగతులకు రాజ్యాంగంలో పేర్కొన్న రిజర్వేషనులు 1980లో అంతం కాగలవనీ, వాటిని పొడిగించవలసిదిగా ఈ సమావేశం కోరగలదనీ, చెప్పారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధికై జాతీయకార్మిక సంఘం 1955లో సమర్పించిన నివేదిక లోని సూచనలు ఇంతవరకు అమలు జరగలేదన్నారు. ఈ సమావేశ ఆధ్వర్యం సంఘం ఇటీవల మొదటి సమావేశం జరిపిందనీ, తరిగి 13వ తేదీన సమావేశం కాగలదనీ, ఆధ్వర్యం సంఘం అధ్యక్షులైన శ్రీ లచ్చన్న తెలిపారు.

పాకిస్తాన్‌కు వాజ్‌పేయి హెచ్చరిక

కాశ్మీర్ స్వయంనిర్ణయప్రశ్న రేపటం నిప్పుతో చెర్లాటమే

న్యూఢిల్లీ, డిశంబరు 6 : పాకిస్తాన్‌కు ఇబ్బందుల లొచ్చినప్పుడల్లా అది కాశ్మీర్ స్వయం నిర్ణయ ప్రతిపత్తి అంటూ పాకు రేపడియటం విషయంలో భారత విదేశాంగ మంత్రి శ్రీ వాజపేయి తీవ్రంగా హెచ్చరిక చేశారు. "అది నిప్పుతో చెలగాటం ఆడడమే" నని శ్రీవాజపేయి నేడు లోక్‌సభలో అన్నారు.

తూర్పు పాకిస్తాన్ ఇప్పుడు స్వతంత్ర బంగ్లాదేశ్ అయింది. పాకిస్తాన్ తన గత చరిత్రను విస్మరించరాదు. పాకిస్తాన్ పాలకులు గతాన్ని మరచి దుస్సాహసానికు దిగితే పర్యవసానాలు దానికి మేలు చేయ రృవలనిశ్రీవాజపేయి శ్రీయుతులు చిట్టా బాసు (ఫార్వర్డ్ బ్లాక్) డా. కరణ్ సింగ్, సాగత్‌రాయ్ (కాం) లు ప్రతి పాదించిన సవధాన తీర్మానంపై మాట్లాడుతూ అన్నారు.

పరిశీలక బృందం వ్యాఖ్య సత్యవిదూరంగా వున్నదని సమితి ప్రత్యేక అనుసంధానకర్తకు చెప్పామని, కాశ్మీర్‌కు సంబంధించి సమితి తీర్మానాలు కొన్ని యింకా రికార్డులలో అలాగే వున్నాయని నారు. విశదీకరించారని శ్రీ వాజపేయీ అన్నారు. కాశ్మీర్ గురించి సమితి సర్వప్రతినిధి సభ తీర్మానాలు ఏమీ లేవని, భారత, పాకిస్తాన్‌లకు సంబంధించి భద్రతా మండలి మాత్రమే కొన్ని తీర్మానాలను ఆమోదించి నదని శ్రీ వాజపేయీ స్పష్టం చేశారు.

లలో చేర్చడం ఏదో కొంత దేశంతో చేసిన పనిగా కన్పిస్తున్నదని ఆయన అన్నప్పుడు "కాదు యిది ఘోరం" అని ఒక సభ్యుడు వ్యాఖ్యానించారు. సరే అని శ్రీ వాజపేయీ సమాధాన మిచ్చారు.

జమ్మూ-కాశ్మీర్ పై సమితి బృందం విపరీతపు వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: నిష్పక్షత నిరోధం గురించి, అల్ప సంఖ్యాక వర్గాల రక్షణ గురించి సమితి పరిశీలక బృందం ఒకటి అందజేసిన నివేదిక నుంచి "జమ్మూ కాశ్మీర్ పలన పాలనలో రేపో అన్యాయ అధిపత్యంలో పున్నదన్న" మాటలను తొలగించేటట్లు చేయగలరని విదేశాంగమంత్రి శ్రీ ఎ. బి. వాజపేయీ నేడు లోక్‌సభలో హామీ యిచ్చారు.

శ్రీ చిట్టాబాసు, డాక్టర్ కరణ్‌సింగ్, శ్రీ సాగత్‌రాయ్ ప్రశ్నకు శ్రీ వాజపేయీ సమాధానమిస్తూ సమితి ప్రధాన కార్యదర్శి తమ నివేదికలో మాట్లాడుతున్నారు.

పరిస్థితులు రేపో ఎలాగో పరిణతి చెందుతున్నాయి. జమ్మూ కాశ్మీర్‌లో చేస్తున్నట్లే ఏవి సమితి పరిశీలక బృందాలు లేదా శ్రీ వాజపేయీ స్పష్టం చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో పరిస్థితి ఎలా ఉన్నదనేది ఆ బృందాలు తెలియజేస్తాయని ఆయన అన్నారు.

మంత్రుల రాజీనామాల వ్యవహారం

సీనియర్ సహచరులతో ప్రధాని మంతనాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 6: జనతాపార్టీ ప్రత్యక్ష దిగనాసిల్లిపోతున్నందుకు, ఆగ్రనాయకుల మధ్య ఐకమత్యం లేనందుకు కొందరు మంత్రులు అసంతృప్తి చెందుతున్నారని కొన్ని పత్రికలలో వచ్చినవార్తలను పురస్కరించుకొని ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న కొందరు సీనియర్ మంత్రుల అభిప్రాయాలను తెలుసుకొనేందుకు వారితోసమావేశం జరిపారు.

కేంద్రమంత్రివర్గంలో చేరగలరనుకుంటున్న శ్రీ చరణ్‌సింగ్‌కు తనకు మధ్య జరిగిన సంప్రతింపుల గురించి కూడా మంత్రివర్గంలోని సీనియర్ సహచరుల అభిప్రాయాలను శ్రీ దేశాయ్ కోరినట్లు తెలుస్తున్నది.

శ్రీ దేశాయ్ నిన్న కలసుకున్న మంత్రులలో శ్రీ ఎ. బి. వాజపేయీ, శ్రీ బిజూపట్నాయక్, శ్రీ మోహన్‌ధారియా వున్నారు. శ్రీ దేశాయ్ నేడు కూడా కొందరు మంత్రులను కలుసుకోగలరనుకుంటున్నారు.

కేబినెట్‌లో ఏకమత్యానికి ప్రభుత్వం పని చేయడానికి సంబంధించిన వివిధ సమస్యలపై ఎంతో ఎం. పి. ల అభిప్రాయాలను తెలుసుకొని నిమిత్తం శ్రీ దేశాయ్ ఈ నెల మధ్య వారంనుంచి జనతా ఎం. పి. లను బృందాలవారీగా కలుసుకోవాలని కొంటున్నారు.

ఇదిలా వుండగా శ్రీ దేశాయ్‌కి, శ్రీ చరణ్‌సింగ్‌కు మధ్య జరిగిన చర్చల [illegible] శ్రీ నిజాలింగప్ప నిన్న సీనియర్ సహచరులతో సంప్రదింపులు జరిపారు. జనతా పక్ష అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్, జనతా సి. ఎ. శ్రీ [illegible] కూడా నిందుకు హాజరయినారు. శ్రీ బర్నాలా, శ్రీ ఫెర్నాండెజ్, శ్రీ మధు దండవతే, శ్రీ మోహన్‌ధారియా, శ్రీ వాజపేయీలు ఢిల్లీలో లేకున్నారు.

రాజ్యసభ చేసిన మార్పులతో 45వ రాజ్యాంగ సవరణ బిల్లుకు లోక్‌సభ సాధారణ ఆమోదం

న్యూఢిల్లీ, డిశంబరు 6 : రాజ్యసభ సవరించిన రూపంలో రాజ్యాంగం 45వ సవరణ బిల్లుకు లోక్‌సభ నేడు 273—23 వోట్ల, లేదాలో సాధారణ ఆమోదం తెలిపింది.

లోజంలా ఎంతో ప్రయత్నం జరిగిన పిదప సమాధానం ఈ ప్రత్యేక మెజారిటి జనతాపార్టీ సడేరేకును ఆమోదించడం కాంగ్రెసు స్వల్పమెజారిటి. తీర్మానాన్ని సభ మొత్తం సభ్యులలో అధిక సంఖ్యాకులు, హాజరయి వోటు చేసినవారిలో మూడింట రెండు వంతులమంది సభ్యులు ఆమోదించవలసి ఉంది. ఈ పెక్కుగా రిజర్వుడు అనుకూలంగా వచ్చింది కాబట్టి 269 వోట్లు రావలసి ఉంటుందని అంచనా.

బిల్లు దశలో హెచ్చు రిజర్వేషన్ వరకు క్లాసుకు పరిమితం 25వ వోట్లు, అనుకూలంగాను, 26 వోట్లు ప్రతికూలంగాను పడినట్లు చూపడంలో గందరగోళం కలిగింది.

గడియారం నిర్ణీత వ్యవధిని మించిన గానే లోక్‌సభ నిబ్బంది, సభలో కలయతిరిగి సవరణలను సమాదాన చేయడం మామూలుగా జరిగేదనే—ప్రారంభించారు. ఆ తరువాత సభాపతి ఫలితాన్ని ప్రకటించారు. అవసరమైన మెజారిటీలో రిజర్వేషన్ ఆమోదించబడినట్లు తెలిపారు.

వోటింగ్ తరువాతభాగం చేపు ప్రశ్నోత్తరాల సమయం ఆనంతరం పర్యవసానం జరుగుతుందని సభాపతి ప్రకటించారు.

రాజ్యాంగం 45వ సవరణబిల్లులోరాజ్యసభ చేసినసవరణలను ప్రభుత్వంమామోదించింది.అదే విధంగా వాటిని ఆమోదించవలసిందని నేడు లోక్‌సభను కోరింది.

బిల్లు విషయంలో ఉభయ సభల మధ్య గల అభిప్రాయ భేదాలు కొనసాగితే అది మరిగి పోతుందని, సభాపతి శ్రీ హెగ్డే ప్రకటించిన తర్వాత విద్యామంత్రి డాక్టర్ సుందర్ బిల్లును సవరణ ప్రతిపాదిస్తూ రాజ్యసభ చేసిన మార్పులను ఆమోదించవలసిందని సభ్యులను కోరారు.

ప్రొఫెసర్. వి. కనగర్ వెలువడిన ధర్మసందేహాలకు సమాధానమిస్తూ రాజ్యసభలోని పర్యవసాన రూపంలో ఈ బిల్లును లోక్‌సభ ఆమోదించవలసిందని, లోక్‌సభ చర్చలు సవరించిన రూపంలో దానిని రాజ్యసభ ఆమోదించక పోయినా బిల్లు మరిగి పోతుందని కోరారు.

అప్పుడు బిల్లును ధృవీకరణ కోసం తిరిగి సభకు సమర్పించడం లన్న ప్రశ్నే వుండదని శ్రీ హెగ్డే అన్నారు.

లోక్‌సభ ప్రతిపాదించిన ఈ 45వ రాజ్యాంగ సవరణలను రాజ్యసభ తిరస్కరించింది.

[1] శ్రేయో రాజ్యపు ఆదేశక సూత్రాలకై ప్రాధాన్యత కల్పించు హక్కుల ప్రాధాన్యతను దాటుగా సవరించడం.

[2] ప్రస్తుతం న్యాయపరమైన అధికారులలో గల అంతరాలు తొలగించడానికి పరిశీలనా సంఘాలను నియమించే ప్రతిపాదన (ట్రిబ్యునల్) ఏర్పాటుకు [illegible]

[3] భారత రిపబ్లిక్ లేదా దేనిలో మరి ఏతత్వం, సమగ్రతలను ధ్వంసించడం,

[4] రిపబ్లిక్ యొక్క పరిపాలన ప్రజాస్వామిక స్వభావాన్ని ప్రభావితం చేయగల రాజ్యాంగ సంబంధమైన సూత్రాలు, పౌరుల ప్రాథమిక హక్కులు , పరిపాలన వాటింగ్ ప్రాసుదిగా జరిగే ఎన్నికలు, న్యాయస్థానాల స్వతంత్ర ప్రతిపత్తి ప్రమాదంగా మారుస్తుంది.

[5] ఆస్తిహక్కు [illegible] చేయడానికి కేంద్రం పౌరులకు జరగాలని విధించే అధికారాన్ని లంతం చేయడం,

[6] ఆస్తి హక్కును [illegible] కాదనాలను రాజ్యాంగ సంబంధమైన పరిష్కారాన్ని నిర్వర్తించడం.

రాజ్యాంగం 45 వ సవరణ బిల్లును రాజ్యసభ సవరించిన రూపంలో, విద్యామంత్రి డాక్టర్ సుందర్ నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టి ప్రతిపాదించారు.

కాంగ్రెస్(ఐ)పార్లమెంటరీపార్టీ అధ్యక్ష పదవి

శ్రీమతి గాంధి ఏకగ్రీవ ఎన్నిక

న్యూఢిల్లీ, డిసెంబరు 6 : ఇందిరా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలిగా శ్రీమతి ఇందిరాగాంధి నే డిక్కడ ఏకగ్రీవంగా ఎన్నికయారు.

శ్రీమతి గాంధి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలిగా లోక్‌సభలోను, రాజ్యసభలోను పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేస్తారు. లోక్‌సభలో పార్టీ పక్షాల తీర్మానంపై పరిశీలనం ఎలా పుస్తారనేదానికి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలిగా శ్రీమతి గాంధి కొనసాగుతారు. పార్లమెంటరీ పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నికలు చేయాలని ఆ పదవిలో వుండే వ్యక్తి పార్లమెంటు సభ్యుడు కావలసరంలేదని పేర్కొంటూ పార్టీ నియమావళిలో మార్పులు చేశారు.

లోక్‌సభలోను, రాజ్యసభలోను పార్టీ నాయకులుగా శ్రీసి. ఎం. స్టీఫెన్, శ్రీ కమలాపతి త్రిపాఠీ కొనసాగుతారు.

పార్లమెంటరీ పార్టీ సభ్యులుగాని సభ్యులుగాని నేటి ఉదయం జరిగినప్పుడు పార్టీ అధ్యక్ష పదవికి శ్రీమతి గాంధి పేరును శ్రీ ఎస్. బి. రంగా ప్రతిపాదించారు. శ్రీ స్టీఫెన్ బలపరిచారు. తమను ఎన్నుకొన్నందుకు సభ్యులకు శ్రీమతి గాంధి కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంటరీ పార్టీ సభ్యులుగాని సభ్యులుగాని నేటి ఉదయం జరిగినప్పుడు పార్టీ అధ్యక్ష పదవికి శ్రీమతి గాంధి పేరును శ్రీ ఎస్. బి. రంగా ప్రతిపాదించారు. శ్రీ స్టీఫెన్ బలపరిచారు. తమను ఎన్నుకొన్నందుకు సభ్యులకు శ్రీమతి గాంధి కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంటరీ పార్టీ సభ్యులుగాని సభ్యులుగాని నేటి ఉదయం జరిగినప్పుడు పార్టీ అధ్యక్ష పదవికి శ్రీమతి గాంధి పేరును శ్రీ ఎస్. బి. రంగా ప్రతిపాదించారు. శ్రీ స్టీఫెన్ బలపరిచారు. తమను ఎన్నుకొన్నందుకు సభ్యులకు శ్రీమతి గాంధి కృతజ్ఞతలు తెలిపారు.

శీలచ్ఛన్న పైఅవిశ్వాసతీర్మానం ఉపసంహరణ: జనతా శాసనసభ పార్టీ సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 6 : జనతా పార్టీ శాసనసభ విప్ల నాయకులు శ్రీ గౌతు లచ్చన్నపై శాసనసభ సర్వం అవిశ్వాస తీర్మానాన్ని ఉపసంహరించుకోవడానికి ఏకగ్రీవంగా ఆమోదించింది. నిబంధనావళి తయారుకు శ్రీ రామ్ భూపాల్‌రెడ్డి, శ్రీ వి. రామారావు, శ్రీ జయపాల్‌రెడ్డి, శ్రీ ఎన్. నారాయణ, శ్రీ వి. భోజన్నా రిక్వరర్యాలలో ఒక సంఘాన్ని నియమించింది. తీర్మానాన్ని శ్రీ సిరిపురం రంగారెడ్డి ప్రతిపాదించినట్లు శ్రీ అయ్యపురెడ్డి బలపరచారు.

సమావేశానికి శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు అధ్యక్షత వహించారు. అఖిలభారత జనతాపార్టీ కార్యదర్శి శ్రీ రామకృష్ణ హెగ్డే పరిశీలకుడుగా హాజరయారు. సమావేశ వివరాలు త్రిపాఠీ కొనసాగుతారు.

పార్లమెంటరీపార్టీ సభ్యుల సమావేశం నేటి ఉదయం జరిగినప్పుడు పార్టీ అధ్యక్ష పదవికి శ్రీమతి గాంధి పేరును శ్రీ ఎస్. బి. రంగా ప్రతిపాదించారు. శ్రీ స్టీఫెన్ బలపరిచారు. తమను ఎన్నుకొన్నందుకు సభ్యులకు శ్రీమతి గాంధి కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంటరీ పార్టీ సభ్యులుగాని సభ్యులుగాని నేటి ఉదయం జరిగినప్పుడు పార్టీ అధ్యక్ష పదవికి శ్రీమతి గాంధి పేరును శ్రీ ఎస్. బి. రంగా ప్రతిపాదించారు. శ్రీ స్టీఫెన్ బలపరిచారు. తమను ఎన్నుకొన్నందుకు సభ్యులకు శ్రీమతి గాంధి కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంటరీ పార్టీ సభ్యులుగాని సభ్యులుగాని నేటి ఉదయం జరిగినప్పుడు పార్టీ అధ్యక్ష పదవికి శ్రీమతి గాంధి పేరును శ్రీ ఎస్. బి. రంగా ప్రతిపాదించారు. శ్రీ స్టీఫెన్ బలపరిచారు. తమను ఎన్నుకొన్నందుకు సభ్యులకు శ్రీమతి గాంధి కృతజ్ఞతలు తెలిపారు.

బారిలి ప్రమత్వము

నోటీసు

రేవ బెటాలియన్ 9వ గూర్కా రైఫిల్స్ C/o 56 A.P.O. నందు క్వాసి-పర్మినెంట్ కన్వర్టెడ్ స్వీపర్‌గా ఉద్యోగమందు గల వెంకిష్ భార్యయైన శ్రీమతి సరసమ్మ సెలవు లేకుండా తేది 1 నవంబరు 1975 నుండి గైరుహాజరైనందు వల్ల 1965 సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ మరియు అప్పీల్) రూల్సు యొక్క 14వ రూల్ క్రింద చార్జిషీటును ఆమె యొక్క ఇంటి చిరునామాకు రిజిష్టర్డు పోస్టు ద్వారా పంపగా అది దెబ్బతినకుండా తపాలా అధికారులు తిప్పి పంపబడినది. అందువల్ల శ్రీమతి సరసమ్మ ఆమెను సర్వీసు నుండి ఎందుకు తొలగించరాదో కారణమును ప్రాతమూలంగా దాఖలుపర్చుటకు ఈ ప్రకటన పత్రికలో వెలువడిన ఒకనెల రోజుల వరకు అవకాశం యివ్వబడినది. అదిధంగా చేయనంతట సి.పి.ఎస్. (సి ఏ(డి)రూల్సు 1965 యొక్క రూల్ 19 (ii) ననుసరించి తగిన చర్య తీసికొనబడునని తెలియపర్చడమైనది.

(సం) హెచ్ ఎస్. సంధూ
బ్రిగేడియర్
కమాండర్ ఆంధ్రా సబ్—ఏరియా
సికింద్రాబాద్—500010.

dawp 686(168)/78

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

Ref. No. 2807/U2/78
తేదీ 27.11.78

ఫారెస్ట్ యుటిలైజేషన్ ఆఫీసరు,
కార్యాలయము, ఆంధ్రప్రదేశ్,
హైదరాబాద్.

డా. పి. ఎస్. రావు ఐ.ఎఫ్.ఎస్.
ఫారెస్ట్ యుటిలైజేషన్ ఆఫీసర్, ఏ. పి.
హైదరాబాద్.

అమ్మకపు నోటీసు

ఖమ్మం, డివిజన్ ఫారెస్ట్ ఆఫీసర్, అమ్మాలగూడెం నందిన ఏ.పి.ఐ. 464 గల ప్రభుత్వ వాహనమును 'ఏ' షెడ్యూలునందు తెలియ పరచుము ప్రకారం ఫారెస్ట్ యుటిలైజేషన్ ఆఫీసర్, హైదరాబాద్ వారిచేగాని, లేదా వారిచే అనుమతి పొందిన ఏ యితర అధికారిచేగాని తేది 15.12.78 నాడు ఉ. 11 గం. లకు యీ క్రింది షరతులకులోబడి వేలానా బహిరంగ వేలంలో అమ్మబడునని ప్రజల ఎరుక నిమిత్తం యీ ప్రకటన ద్వారా తెలుపడమైనది.

1 ధరావతు చెల్లింపు : ఈ అమ్మకము జరుపు నందంధించి ధరావతు క్రింద రు. 1000 (ఒక వేయి రూపాయలు మాత్రం) చెల్లించవలసి ఉండును / అమోగా పాటలకి ఏ వ్యక్తి కూడా పాల్గొనుటకు అనుమతింపబడరు.

2. ధరావతు తిరిగి చెల్లింపు : అమ్మకం నిర్వహించు అధికారి ఏదైన పాటదారుని యొక్క ధరావత్తును పుచుకొనుట యుక్తమనిభావించిన విషయంలోతప్ప, విజయం పొందిన పాటదారుని ధరావత్తు మినహా అమ్మకం సమయంలో సేకరించిన పాటదారులయొక్క ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లింపబడును. విజయం పొందిన పాటదారుయొక్క ధరావత్తు అమ్మకంయొక్క యూనిట్‌కు సంబంధించి అమ్మకం మొత్తంయొక్క భాగంగా దానిని తమ వద్ద పుంచుకొనబడును.

3. నిర్వహించు అధికారిచే తుది నిర్ణయం : అమ్మకం సమయంలో ఏదైన వివాదం ఏర్పడినయెడల, అమ్మకం నిర్వహించుఅధికారి నిర్ణయమే తుది నిర్ణయము.

4. అమ్మకం రోజున అమ్మకం తర్వాత చెల్లింపు సొమ్ము:—

(ఎ) ఒకవేళ అమ్మకం మొత్తం చెల్లించిన ధరావతుకంటె హెచ్చుగా, లేదా తక్కువగా నున్న యెడల విజయం పొందిన పాటదారుడు ఆ మొత్తములో పాట ముగిసిన వెంటనే చెల్లించవలెను.

(బి) పాటపాట మొత్తం రు. 5,000 పైగా వున్నయెడల హెచ్చు పాటదారుడు పాట మొత్తంలో ¼ వంతుగాని, ధరావత్తు మిగాని ఏది హెచ్చయినచో దానిని వేలం ముగిసిన వెంటనే తెలియచేయవలెను. అట్లు, చేయనంతట హెచ్చుపాటదారుని బాధతప్పైన, సమ్ము పై తిరిగి అమ్మబడును.

5. నిర్ధారణకు లోబడి అమ్మకము : ఈ అమ్మకము నిర్ధారణకు లోబడి వుండును. అమ్మకమును నిర్ధారణచేయు అధికారి ఏ కారణం తెలుపకుండా ఏ పాటనైనను తిరస్కరించు అధికారం గలిగియున్నారు. తగిన అధికారి నుండి వ్రాతమూలకమైన ఆర్డర్లు వచ్చు వంతవరకు వారి పాటలను అంగీకరింపబడినవని భావించవలదని పాటదారులను హెచ్చరించడమైనది.

అమ్మకం సమయంలో చెల్లించిన సొమ్ము పాటలు పూర్తియై, నిర్ధారణ జరిగిన తరువాత రెండవంత త్వరలో తిరిగి చెల్లించబడును. మొత్తమునకు వడ్డీ యివ్వబడదు.

నిర్ధారణ జరిగిన పిదప చెల్లింపులు తగిన అధికారినుండి నిర్ధారణ ఆర్డర్లు పంపకానికి (10) రోజులలోగా హెచ్చు పాటదారులు మిగిలిన సొమ్మును చెల్లించవలెను. ఏదైన యితర నిబంధనలు పుస్తకములందు అమ్మకం సమయంలో తెలియపర్చబడును.

షెడ్యూలు - A

అమ్మకపు వాహనముల వివరములు

వాహనం తరగతి — లారీ
తయారు పేరు— డాడ్జ్
బాడీ నమూనా — వుడెన్.
తయారు చేసిన సంవత్సరం — 1961

ఎగ్జిక్యూటివ్ యుటిలైజేషన్ ఆఫీసర్.

CIPR No. 1652/Advt/78

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

అంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్

హైదరాబాదు.

కావలెను

సోషల్‌వర్క్ సర్టిఫికేటు బోధించుటకు సోషల్‌వర్క్ ఇన్‌స్ట్రక్టర్ల ఉద్యోగానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థిని ఎం. ఎ. (సోషల్‌వర్క్) పాసై వుండి 35 ఏండ్లకు లోపు వయసు గల్గి, ఈ రంగంలో మూడు సం.ల అనుభవం గల్గి వుండవలెను. అర్హత మరియు అనుభవంపై ఆధారపడి జీతం నిర్ణయించబడును. దరఖాస్తులు తెల్ల కాగితంపై జనరల్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్‌ఫేర్, హైదరాబాదు—500482 చిరునామాకు వ్రాసి తగిన పిడేట్ల కాపీలను మరియు స్వంత చిరునామా గల్గి సాధ్యమైంటంచి వున్న కవరును జతపర్చి ఈ కార్యాలయమునకు 18.12.78వ తేదీన గాని లేక అంతకుముందుగా గాని చేరునట్లు పంపవలెను.

(సం) పి. జగన్నాథం
జనరల్ సెక్రటరి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పీటిపారుదల మరియు విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు విభాగము, నాగార్జునసాగర్ కాలువల సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము, నెల్లూరు, ఒంగోలు తాలూకా.

టెండర్లు వాయిదా ప్రకటన

నాగార్జునసాగర్‌కాలువలసూపరింటెండింగు ఇంజనీరు నెల్లూరు, ఒంగోలు తాలూకా వారిచే టెండరు నోటీసు నెం 5/78—79 ప్రకారము పిలువబడినమలుకుగాను టెండర్లు యీ దిగువ సూచించిన విధముగా వాయిదా వేయబడినవి.

1. టెండర్లు తీసుకొను ఆఖరుతేది:— 22—12—78 తేది సా. 3గం.వరకు టెండర్లు ఆదేరోజు సాయంత్రము 3.30 గంటలకు తెరువబడును.
2. టెండరు ఫారముల కొరకు ధరఖాస్తులు వేరవలసిన ఆఖరు తేది 8—12—78.
3. టెండరుఫారముల సప్లయిచేయుకాలము: 15.12.78 నుండి 18.12.78వరకు

టెండరు నోటీసు నెం. 5/78—79. ప్రకారము పిలువబడిన పనులు అయిటమునెం 1, 2, 3(మూడు పనులకు) లేక అయిటం నెం. 1కి పెట్టిన టెండర్లకు అధికృత యివ్వబడును.

పైన పేర్కొన్న టెండరు నోటీసులోని యితర నిబంధనలలో ఎట్టిమార్పులేదు.

సూపరింటెండింగ్ ఇంజినీరు,
నాగార్జున సాగర్ కెనాల్స్ సర్కిలు,
నెల్లూరు. తేది 1.12.78

APPSC

పత్రికా ప్రకటన

13.10.78 తేదిన ఈ పత్రికలో అడ్వర్టైజ్‌మెంటు నెం. 18/78 క్రింద [1] డిప్యూటీ డైరెక్టరు [ఎపిగ్రఫీ] [2] రిజిస్ట్రరింగ్ ఆఫీసరు ఉద్యోగములకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ చేయబడిన ప్రచురణలో పాక్షిక సవరణగా డిప్యూటీ డైరెక్టరు [ఎపిగ్రఫీ] ఉద్యోగమునకు అర్హతలను యింతకు ముందు ప్రకటించిన విధముగా కాక ఈ క్రింది విధముగా చదువుకోవలెను.

i) ఎపిగ్రఫీ ఒక బోధన విషయముగా కలిగి ప్రాచీన హిందూ దేశ చరిత్ర మరియు పురావస్తు శాస్త్రములో ప్రథమ లేక ద్వితీయ శ్రేణి ఎం. ఏ.

ii) సంస్కృత వ్యాకరణములో, వివరము లైన చాలా చక్కని గ్రహణ శక్తితో పాటు, స్వతంత్రం యివ్వబడినచంద స్సులో సంస్కృత పద్యములు ప్రాయు గలిగిన మరియు ఏ సంస్కృత చంద స్సులో లైను గల భాషీంపు తగిన మాటలలో పూరించు సామర్థ్యము

iii) పాలి, ప్రాకృతి, అరబ్బీ, పర్షియన్, తెలుగు, కన్నడ లిపులలో సామాన్య పరిచయం.

మరియు

IV ఎపిగ్రఫీ ముఖ్యంగా దక్షిణభారత దేశ ఎపిగ్రఫీ పరిశోధన, బోధన క్షేత్రంలో కనీసం 15 సం. లకు తక్కువ గాని అనుభవం

షరా: [1] నెం. 18/78 ప్రకటనను పురస్కరించుకుని డిప్యూటీ డైరెక్టరు [ఎపిగ్రఫీ] ఉద్యోగమునకు యింతకుముందే దరఖాస్తు చేసినవారు పైన ఉదహరించబడిన అర్హతలు కలిగియున్నచో తిరిగి దరఖాస్తు చేయుటవలసిన లేదు.

[2] ఈ పత్రికా ప్రకటనను పురస్కరించుకుని దరఖాస్తులు స్వీకరించుటకు గడువు తేది 21.12.1978.

[3] నెం. 18/78 ప్రకటనను పురస్కరించుకొని యింతకు ముందే దరఖాస్తు చేసిన అభ్యర్థులు డిప్యూటీ డైరెక్టరు [ఎపిగ్రఫీ] ఉద్యోగమునకు పైన ప్రకటించబడిన అర్హతలు కలిగి యుండినచో వారిచే చెల్లించబడిన రుసుము నాకు యివ్వబడును.

12.10.78 తేది నెం. 18/78 ప్రకటనలోని మిగిలిన అన్ని షరతులలో మార్పు లేదు.

లక్నెట్టిపేటలో జరిగిన రాష్ట్ర గ్రామీణ ఛాంపియన్ షిప్ పోటీల్లో కృష్ణా జిల్లా కోకో బాలికల టీమ్ విజయాన్ని సాధించింది. నిలబడినవారు ఎడమ నుంచి కుడికి జి. వి. లక్ష్మీకుమారి, టి. స్వర్ణకుమారి, పై. శివపార్వతి, పి. దుర్గాంబ (కెప్టెన్). ఎం.ఎల్. సుజాత, ఎ. ధనలక్ష్మి, ఎ. నాగలక్ష్మిదేవి. కూర్చున్నవారు : జె. కృపారావు (కార్యదర్శి, జిల్లాసంఘం), టి. వి. ఆర్. కె. జగన్ మోహనరావు (మేనేజరు), ఎం. సిహెచ్. పున్నయ్య చౌదరి (కార్యదర్శి, జిల్లా క్రీడామండలి), జి. వి. రావు [కోచ్], జె. ఎస్. ఆర్. వి. ప్రసాదరావు [మేనేజరు, బులరటిన్], క్రింద కూర్చున్నవారు : ఏ. జాన్సీరాణి, జి. ఫణిరాణి, కె. సంతోషం, బి. విజయలక్ష్మి, కె. మాధవి.

క్రీడారంగం:

ఆటల పోటీలలో ఏలూరు ఉన్నత పాఠశాలల విజయం

ఏలూరు, డిసెంబరు 6: పశ్చిమగోదావరి జిల్లా అంతర్‌మండలం హైస్కూళ్ల క్రీడలు, ఆటల పోటీలు [1978—79 లో] ఏలూరుకుచెందిన సెయింట్ జేవియర్ హైస్కూలు [జూనియర్ కాన్వెంట్] ప్రథమ స్థానం పొంది క్రీడలలోను, ఆటలలోను టీమ్ ఛాంపియన్ షిప్ సాధించినది. ఏలూరుకు చెందిన మరొక హైస్కూలు కె.ఎ.డి.టి. హైస్కూలు ద్వితీయ స్థానం పొందింది.

సెయింట్ జేవియర్‌కు చెందిన శ్రీ ఎం. వి. రమణమూర్తి 23 పాయింట్లలో క్రీడల లో వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ గెల్చుకొని, బంగారు పతకం సాధించుకున్నారు కె.పి.డి. థియోసాఫికల్ హైస్కూలుకు చెందిన శ్రీ కె. వి. సత్యనారాయణ 15 పాయింట్లతో ద్వితీయ స్థానంలో వచ్చారు.

ఈ పోటీలు ఇక్కడకు సమీపంలోని దెందులూరు శ్రీమతి గొరపాటి హైమవతి పరిషత్ హైస్కూలులో నాలుగు రోజులు పోటీలు జరిగినవి.

మాజీ సర్పంచి శ్రీ బొల్లిన సత్యనారాయణ అధ్యక్షతన గత పాయంత్రం హైస్కూలు ఆవరణలో జరిగిన సభలో జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ పి. జనార్దనరావు బహుమతి ప్రదానం చేశారు.

హైస్కూలు ఫిజికల్ డైరెక్టరు శ్రీ మొటపర్తి బాపిపీడు [కార్యదర్శి] స్వాగతం పల్కారు. సర్ సి.ఆర్.ఆర్. కాలేజి వైస్ ప్రిన్సిపాల్ శ్రీ సి. కృష్ణాజీరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వాకిపాడ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రాంతీయ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. సూర్యనారాయణమూర్తి, పి. ఇ. టి. ఇన్‌స్పెక్టరు శ్రీ పి. నరసింహమూర్తి [కాకినాడ], ఏలూరు జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. జనార్దనరావు ప్రభృతులు పాల్గొన్నారు.

ఆటల ఫలితాలు : ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, షటిల్ [సింగిల్స్, డబుల్స్], క్రికెట్: సెయింట్ జేవియర్ హైస్కూలు, ఏలూరు. బాల్ బాడ్‌మింటన్: పరిషత్ హైస్కూలు, రాజమండ్రి. కో.కో.: పరిషత్ హైస్కూలు, అలంపురం. సాఫ్ట్‌బాల్ : పరిషత్ హైస్కూలు , శృంగవృక్షం. వాలీబాల్: పరిషత్ హైస్కూలు , ఆరవిల్లి, స్విమ్మింగ్: ఎస్. జె.బి.ముద్దిపల్లి హైస్కూలు, భీమవరం. కబడి: మిషన్ హైస్కూలు నర్సాపురం.

క్రీడల ఫలితాలు: 110 మీటర్లు డాష్: వి. ఆదమ్ [ఎ.కె.పి.డి.టి.] 110 మీటర్లు డాష్: ఎం. వి. రమణమూర్తి [సెయింట్ జేవియర్] 200 మీటర్లు డాష్: పి.సాల్. ప్రసాదరావు [సెయింట్ జేవియర్] 400మీ. డాష్: వి. ఆదమ్, 800 మీ. పరుగుపందెం కె. మరియన్న [సెయింట్ జేవియర్] ప్రథమ స్థానంలో వచ్చారు.

1500 మీ. పరుగుపందెం: కె.మరియన్న [సెయింట్ జేవియర్] పోల్‌వాల్ట్ ఎం..వి. రమణమూర్తి [సెయింట్ జేవియర్] 86అం.—4అం. ఎత్తు దూకారు.

హైజంప్: కె. యస్నేశ్వరరావు [పరిషత్ హైస్కూలు, శృంగవృక్షం] 4 అ.11 అం. ఎత్తు దూకారు.

బ్రాడ్‌జంప్: ఎం. వి. రమణమూర్తి [సెయింట్ జేవియర్] పోస్ట్‌పుట్ జంప్: ఎం. వి. రమణమూర్తి [సెయింట్ జేవియర్] షార్ట్ పుట్: కె. వి. సత్యనారాయణ [కె.పి.డి. టి.] 29 అ. 05 అం. దూరం విసిరారు.

డిస్కస్ త్రో: కె.నాగేశ్వరరావు [సెయింట్ జేవియర్] జావెలిన్ త్రో: కె. వి. సత్యనారాయణ [కె.పి.డి.టి.] స్విమ్మింగ్: ఎ. బ్రహ్మం [భీమవరం] వీరు ప్రథమంలుగా వచ్చారు.

4×100 మీ. రిలే: కె. పి. డి. టి. థియోసాఫికల్ హైస్కూలు ఏలూరు [57.3 సెకన్లు]

4×200 మీ. రిలే: సెయింట్‌జేవియర్ హైస్కూలు ఏలూరు [4 ని.28సె.]

[స్వ.వి]

—:o:—

ఏపూరు వద్ద బస్సు ప్రమాదంలో వ్యక్తి మృతి

వెంకటగిరి, డిసెంబరు 6 : ఇందుకూరి పస్తాన్‌రెడ్డి అనే వ్యక్తి ఏపూరు గ్రామం వద్ద ఒక ప్రయివేటు బస్సునుంచి దిగుతూ, క్రిందపడి గాయాలకులోనై అక్కడికక్కడే చనిపోయాడు. ఆ వ్యక్తి బస్సు దిగి ఉంటాడనుకొని, బస్సు డ్రయివరు బస్సును వెడిగా కదిలించిన కారణంగా, 20 గజాలదూరం ముందుకు బస్సుతోపాటు ఆ వ్యక్తి లాగుకొని పోవడంతో ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తోంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ.వి.)

మద్రాస్ మార్కెట్

మద్రాసు, డిసెంబరు 6 :

	రూ—పై
పేరుశనగపప్పు 80 కిలో	247—00
పేరుసెనగమానె రెడి క్వింం.	665—00
అమ్మకంపప్పుతోసహా పేరుసెనగ మానె చిల్లరధర కిలో	7—20
నవ్వుతి 16.5కి డబ్బా	
అమ్మకంపప్పుతోసహా కొబ్బరిమానె 16.6కి.డబ్బా	152—00
అముదం క్వింం. మద్రాసు గోడవున వద్ద	550—00
అముదం 10.5కి.డబ్బాలో	85—00
అగ్గిమార్క్	247—00
చిల్లరధర డబ్బా	15—50
నువ్వులమానె	122—127
చిల్లరధర	8—25
పేరుసెనగచెక్క 2 కి బస్తా	85—00
పంచదార	218—220
బార్‌సిల్వర్	1595—00
రిఫైన్డ్	16—05
లోకల్ సిల్వర్	1550—00
బంగారం	859—00
22క్యారటీ బంగారం	80—00

కోడిగుడ్ల ధరలు

మద్రాసు :—

డజను	5—40

వెండి, బంగారం ధరలు

బొంబాయి మార్కెట్టు:—

వెండిధర	1546—00
బంగారం ధర	824—00

"థంసప్" సుందరి పోటీలో విజేతలు

గుంటూరు, డిసెంబరు 6 : ఇక్కడ 'థంసప్' సుందరిగా కుమారి సుమలత ఎన్నిక అయ్యారు. కుమారి అమిత రెండవ అందగత్తెగా, కుమారి హేమలతను మూడవ సుందరిగా ఎంపిక చేశారు. గుంటూరు ఫిలిం ఫ్యాన్సు అసోసియేషన్, కొన్ని సేవ సంస్థలు కలసి నిర్వహించిన ఈ పోటీలకు సంగీత ఉత్సవానికి శ్రీ ఎమ్. సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీమతి జమున రమణారావు బహుమతులను పంచిపెట్టారు. (స్వ.వి.)

కార్యవర్గానికి నియామకాలు

స్వరణ్ సింగ్ చర్యపై కాంగ్రెస్‌వాదుల తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 6 : కాంగ్రెస్ కార్యవర్గంలో ఎన్నికద్వారా భర్తీ కావలసిన నాలుగు స్థానాలకు శ్రీ సిద్ధార్థ శంకర్‌రే ప్రభృతులను పార్టీ అధ్యక్షుడు శ్రీ స్వరన్ సింగ్ నియమించడం పార్టీ నియమావళికి విరుద్ధమని, ముగ్గురు కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు, ఒక మాజీ ఎం. పి. శ్రీ పాలికిషాన్ సింగ్ విన్న వించారు.

పార్టీ నియమావళిని ధ్వంసం చేయడానికి మీ రెవరు, కార్యవర్గానికాని నియమావళిత్యా హక్కులేదని, ఆ ముగ్గురు ఎం. పి. లు—శ్రీయుతులు ఉన్నికృష్ణన్, వాయలార్ రవి, ఎ. సి. జార్జి—కాంగ్రెస్ అధ్యక్షునికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ స్వరన్ కొనసాగడాన్ని సవాలుచేస్తూ, కార్యవర్గం ఆయనను "ప్రాదేశికపరి అధ్యక్షుడు"గా ఎన్నుకున్నదని, నిబంధనల ప్రకారం ఆయన నియామకాన్ని ఆరునెలలలోగా ఏ. ఐ. సి. సి. ధ్రువీకరించవలసి వున్నదని, వారు అన్నారు.

పరిస్థితి అలా వుండగా, ఆయన క్రమబద్ధంగా ఎన్నికైన అధ్యక్షునివలె ప్రవర్తించడం పట్ల వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

శ్రీ రే కనీసం ఏ. ఐ. సి. సి. ప్రతినిధి కూడా లేదని, శ్రీ యూనస్ సలీమ్ ఏ. ఐ. సి. సి. సభ్యుడు కారని వారు అన్నారు.

ఐక్యతా వ్యతిరేకుల విమర్శ

శ్రీమతి ఇందిరా గాంధీతో ఐక్యతా చర్చలను వ్యతిరేకిస్తున్న కాంగ్రెసువాదులు విన్న డాక్టర్ కరన్‌సింగ్ నివాసంలో సమావేశమై, శ్రీ రే ప్రభృతుల నియామకాన్ని తీవ్రంగా విమర్శించారు.

శ్రీయుతులు డి. కె. బారువా, ప్రీదు రంజన్ దాస్ మున్షీ, చంద్రజిత్ యాదవ్, సాగర్‌రాయ్, వాయలార్ రవి, శ్రీమతి అంబికా సోని ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

నాగార్జున విశ్వవిద్యాలయ పరిశోధకుల సంఘం

గుంటూరు, డిసెంబరు 6: నాగార్జున విశ్వవిద్యాలయం రిసెర్చి స్కాలర్స్ అసోసియేషనుకు 1978—79 సంవత్సరానికి క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది:

అధ్యక్షుడు: డి. సత్యారెడ్డి, మహిళాప్రతినిధి: శ్రీమతి ఆర్. కోటేశ్వరమ్మ, ఉపాధ్యక్షుడు: శ్రీ ఐ. డి. జితేంద్రదాస్, కార్యదర్శి : డాక్టర్ బి. శ్యామసుందర్, కోశాధికారి: శ్రీ ఎస్. ఆర్. బి. శాస్త్రి. (స్వ.వి)

క్రికెట్; కోటి రూపాయల పందెం!

బొంబాయి, డిసెంబరు 6: భారత్—వెస్టిండీస్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్ట్ పోటీపై క్రికెట్ అభిమానులు పెద్ద మొత్తంలో పందాలు కాశారట. దేశ-తటా నుండి కోటిరూపాయల మేరకు పందాలు కాసుకున్నట్టు తెలిసింది.

అంటే ఈ విషయం పోలీసులకు ఎలా తెలిసిందో ఏమో! రంగంలోకి దిగారు. ఈ రహస్య పందాల వ్యాపారాన్ని ఛేదించారు.

ఉత్తర బొంబాయిలోని సిడోన్‌లో గల ఒక ఇంటిపై పోలీసులు దాడి జరిపారు. ఆ ఇంటిలోని రు. 10వేల, స్వాధీనపరుచుకున్నారు. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

క్రికెట్ అభిమానులలో కొందరు వెస్టిండీస్‌కి బట్టు గెలుస్తుందని పందాలు కాస్తే, మరికొందరు భారత్ విజయం సాధిస్తుందని కాసారట. అంతటితో ఆగలేదు. డ్రా అవుతుందని, గవాస్కర్, కపిల్ చరణ్‌లు సెంచరీలు చేస్తారని కొందరు పందాలు వేశారు. ఈ పందాలన్నీ కేవలం పేపర్లలో మాట్లాడి కాసుకున్నారట. విచ్చలవిడితనం. వెర్రివాళ్ళా లేక క్రికెట్ పిచ్చివాళ్ళా!

ఈ పందాల వ్యాపారం రూపాయిపోటు ఎంబసీలో జరిగింది.

ముఖ్యమంత్రి షష్టిపూర్తి ఉత్సవానికి సన్మాన సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 6 : శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతను ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి షష్టిపూర్తి ఉత్సవాలు జనవరి 13 న జరుపడానికి ఒక సన్మాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి మిత్రులు, శ్రేయోభిలాషులు ఈ నిర్ణయం చేశారు. డాక్టర్ జె.వి.వి. గోపాలరెడ్డి, శ్రీ సిహెచ్ అక్బరుఖాన్ ఉపాధ్యక్షులుగాను, డాక్టర్ దివాకర్ల వేంకటావధాని కార్యదర్శిగాను ఎన్నికైనారు.

నవంబరు 13 న అభినందన సంఘ ప్రథమ సమావేశం జరిగింది. అప్పుడు అభినందన సంచికను డాక్టర్ గోపాలరెడ్డి అధ్యక్షులుగాను, డాక్టర్ దివాకర్ల వేంకటావధాని కార్యదర్శిగాను ఒకసంఘాన్ని ఏర్పాటు చేశారు. ప్రజాసంబంధ ఉపసంఘానికి శ్రీ అక్బరుఖాన్, ఆర్థిక సంఘానికి శ్రీ టి. రామచంద్రయ్య, కార్యక్రమ ఉపసంఘానికి శ్రీ ఎస్. జి. రంగా, సాంస్కృతిక ఉపసంఘానికి శ్రీ డి. వి. ఎస్. రాజు అధ్యక్షులుగా ఉపసంఘాలు ఏర్పడినవి. ఉపసంఘాలు డిసెంబరు ఐదు మంగళవారం సమావేశమై జరుగుతున్న పనిని పరిశీలించినవి. జనవరి 13 న సాయంత్రం నాలుగుగంటలకు లాల్ బహదూర్ స్టేడియంలో అభినందన సభ జరుగుతుంది. మధ్యాహ్నం 1—30 గంటలకు ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిని పూరేగింపులో తార్నాకనుంచి బయలుదేరతీసి నాలుగు గంటలకు స్టేడియంకు తీసుకువస్తారు.

సభలో వివిధ సంఘాల పక్షాన ముఖ్యమంత్రికి పుష్పహారాలు, అభినందన పత్రాలు, బహూకరణ చిహ్నాలు సమర్పిస్తారు. ముఖ్యమంత్రి యథోచితంగా సమాధాన మిచ్చాక సాంస్కృతిక కార్యక్రమం జరుగుతుంది. సాంస్కృతిక కార్యక్రమంలో నృత్య, నాటక, సంగీత కాలక్షేపాలు ప్రాధాన్యంగల దాకా నిర్వహిస్తారు. రాజధానిలోను, జిల్లాలనుంచి సన్మాన సంఘానికి సహకారం బాగా లభిస్తోందనీ, అభినందన సభలో చాలా మంది పాల్గొనగలరని శ్రీ బ్రహ్మయ్య తెలిపారు.

స్టాట్ కాజస్‌కోర్టు, మద్రాసు.

దావా నెం. 1040/1978.

టి. జి. రాజమాణిక్యం — వాది

V/S

శ్రీరాములు నాయుడు, స్పాంక్స్ కెమికల్స్ [ప్రై] లిమిటెడ్, హిందూస్థాన్ డెవలప్‌మెంట్ ఏరియా గాజుల మాండ్యన్ పోస్టు లేణిగుంట [అ.ప్ర].

రు. 1202 లు రాబట్టు కొనుటకు తేబడిన పై దావా గౌరవనీయ 2 వ జడ్జి గారి సమక్షమున ప్రతివాది హాజరగుటకు 18.12.1978 కి వాయిదా వేయబడినది.

మతీన్ ఘటాల,
ప్లెయిన్‌టిఫ్స్ కౌన్సిల్.

అయుధాల కర్మాగారంలో పేలుడు ఒకని మృతి

జబల్‌పూర్, డిసెంబరు 6: ఇక్కడకు సమీపంలోని ఆయుధ కర్మాగారంలోమొన్న పేలుడు సంభవించినప్పుడు ఒక వ్యక్తి మరణించాడని, మరో వ్యక్తి 'గాయపడ్డాడని' అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

చిత్తూరు పురపాలక సంఘం

టెండరు తాఖీదు

కా. లె. నెం. 1414/ఇ1/78

ఈ క్రింద తెలిపిన పనులకు గాను సీలు వేసిన టెండర్లు 26—12—78 వతేదీ సాయంత్రం 4 గంటలకు పురపాలక కార్యాలయమునందు కమీషనరు లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని తీసుకొని అదేరోజు సాయంత్రము 4.30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూలు ఆయా పనులకు ఎదురుగా తెలిపిన ధరను చెల్లించి 22.12.78 వ తేదీ సాయంత్రము 4.00 గంటలకు పురపాలక ఇంజనీరింగు కార్యాలయమునందు పొందవచ్చును. పనులు పనులకు ధరావత్తు 23—12—78 వ తేదీ సాయంత్రము 4.00 గంటలకులోగా పురపాలక ఇంజనీరు చెల్లించవలెను.

ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో ఇంజనీరు వారి కార్యాలయములో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని పేరు	అంచనా మొత్తము	షెడ్యూలు ధర	ధరావత్తు	పని పూర్తి చేయుకాలము
		రు.	రు.పై.	రు.	
1.	చిత్తూరు పురపాలక గాంధి విగ్రహము మరియు ధర్మ సంధి యందు గల టు. బిలాండు మరియు ఇంటరు సెక్షనులకుపెయింటువేయుట అంచనా సంఖ్య. 43/78.	2500	5.25	65	20 రోజులు
2.	చిత్తూరు పురపాలక పసరి గృహమునకు సోపానాలు మరియు చెట్లను సరళధా చేయుట. అంచనా సంఖ్య 44/78.	5000	5.25	125	15 రోజులు
3.	చిత్తూరు పురపాలక సంత పేట పి.ఎస్.సి ఉన్నత పాఠశాలలో బి. ఎస్. రోడ్డు మరియు ఇతర రోడ్లను కలుపుట మరియు మిట్టపల్లములను సరి చేయుట ముప్పగు పనులకు. అం.నెం.46/78	17000	5.25	425	30 రోజులు
4.	చిత్తూరు పురపాలక జిల్లా కోర్టు సంధి నుండి పురపాలక సంతపేట సరిహద్దు వరకు అరగొండ రోడ్డుకు బి. టి. అతుకులు వేయుటతారుతో సహా. అం. 47/78.	16000	5.25	400	30 రోజుల్లో
5.	చిత్తూరు పురపాలక లోని రిగ్గు జావులకు సిమెంటు రింగులు కట్టుట. అం. 48/78.	6700	5.25	170	30 రోజులు
6.	చిత్తూరు పురపాలక సంత పేట బూస్టరు సంపుస్టేషనుకు అడనపు సంపుబావులు [Jump Wells]కట్టుట అం. 49/78.	7700	5.25	195	20 రోజులు
7.	చిత్తూరు పురపాలకబజారు ఏరి బదరి స్టోరు నుండిఇంటి సంఖ్య 12.6.124 వరకు బి. టి. సెమ్రిగేటు 100 మి.మీ. ఘనములో వేసి దానికి బి.టి. ఉపరితలము వేసిబి.టి ఇసుక తారు పూత వేయుట అం. 50/78.	8000	5.25	200	20 రోజులు
8.	చిత్తూరు పురపాలక వరసింహదాసు సందునుండి 12.6.84 సంఖ్య గల ఇంటివరకు బి.టి సెమ్రిగేటు బి.టి ఉపరితలం వేయుట బి.టి. ఇసుక తారు పూతతో రోడ్డు వేయుట అం. 51/78.	24500	5.25	620	30 రోజులు
9.	చిత్తూరు పురపాలక ఈశ్వరగుడి వీధినుండి 13.3.26 సంఖ్య గల ఇంటివరకు 10. మి.మీ. ఘనములో బి.టి. సెమ్రిగేటు బి.టి. ఉపరితలములో బి.టి. ఇసుకతారు పూతతో రోడ్డు వేయ

పతేపూర్‌లో జనతా విజయం: కాంగ్రెస్(ఐ) అభ్యర్థిపై 30 వేల ఓట్ల మెజారిటీ

ఫతేపూర్, డిసెంబరు 6 : ఫతేపూర్‌నుంచి పార్లమెంటుకు జరిగిన ఉపఎన్నికలో జనతా పార్టీ అభ్యర్థి శ్రీ లియాకత్‌హుస్సేన్ ఘన విజయం సాధించారు. శ్రీ హుస్సేన్ సమీప ప్రత్యర్థి కాంగ్రెసు (ఐ) అభ్యర్థి శ్రీ ప్రేమ్‌మదర్‌తివారిపై 30,066 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

శ్రీ లియాకత్ హుస్సేన్ విజయంతో ఒక వారం రోజులలో జనతాపార్టీ, ఇందిరా కాంగ్రెసును రెండవ పర్యాయం వోడించటం జరిగింది. అంతకుముందు ఉపఎన్నికలో ఫతేపూర్‌లో ఉపఎన్నికలో జనతా, ఇందిరా కాంగ్రెస్‌పై విజయం సాధించివున్నది.

మే నెలలో ఆజమ్‌ఘర్ ఉప ఎన్నికలో మధురలోన వోటమికి ఇప్పుడు జనతాపార్టీ విజయంతో ప్రతీకారంసాధించినట్లయింది. ఫతేపూర్ బందా జిల్లాలు రెండింటిలోనూ జనతాపార్టీ తమకు (ప్రజాదరణ, అభిమానాలు నిరూపించుకొన్నది. [ఫతేపూర్ పార్లమెంటరీ నియోజక వర్గంలో యీ రెండు జిల్లాల అసెంబ్లీ నియోజకవర్గ భాగాలూ వున్నాయి]

విన్న జనతా విజయంతో యూపీ. మంత్రి లోకేపతో ఇందిరాకాంగ్రెసుకు ప్రాతినిధ్యం ఉన్నట్లేనా పుండటం కొనసాగుతుంది ఆజంఘర్‌నియోజకవర్గంలో శ్రీమతి కిద్వాయి మాత్రమే లోకేపతో ఉన్నారు. ఏ. నుంచి ఎన్నికయిన వెంటనే ఇందిరా కాంగ్రెసు అభ్యర్థి, శ్రీ లియాకత్ హుస్సేన్‌కు 130621 వోట్లు రాగా, శ్రీ ప్రేమ్ దత్ తివారికి 100,555 వోట్లు పోలయినవి. జనతా తన స్థానం నిల్బుకొన్నది.

గత సార్వత్రిక ఎన్నికలలో అప్పట్లో జనతా పార్టీలో పాల్గొంటున్న ముస్లిం పబ్లిక్ అభ్యర్థి శ్రీ జఫీర్ అహ్మదు ఈ స్థానంలో గెలుపొందారు. ఆయన మృతి వల్ల ఈ ఖాళీ ఏర్పడింది.

కాంగ్రెస్ (ఐ) అభ్యర్థితో పాటు మరి 12మంది ఈ పోటీలో వున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రసీంద్రపాల్‌సింగ్. మరి 11 మంది ఇండిపెండెంట్లకు బాలా తక్కువ వోట్లు లభించాయి.

మొత్తం 6 లక్షల 46 వేల మందికి ఎక్కువగా వున్న వోటరులలో 279722 మంది వోటర్లు వోటు చేశారు. 5942 వోట్లు చెల్లలేదు.

ఈ ప్రతిష్ఠాకరమైన ఎన్నికలో జనతా విజయం సాధించినప్పటికీ, కిందటి సార్వత్రిక ఎన్నికలలో జనతా అభ్యర్థి సాధించిన వోట్లకంటె ఇప్పుడు పార్టీ అభ్యర్థి గెల్చు కొన్న వోట్లు చాలా తక్కువ. కిందటి సార్వత్రిక ఎన్నికల్లో జనతా అభ్యర్థికి 227803 వోట్లు, ఇందిరా ప్రత్యర్థికి 57,319 వోట్లు రాగా, 1.7 లక్షల వోట్ల అధిక్యతతో జనతా అభ్యర్థి గెలుపొందడం జరిగింది.

కిషన్‌పూర్, తిందింకి అసెంబ్లీ నియోజకవర్గ విభాగాలలో శ్రీ హుస్సేన్‌కు అధికంగా వోట్లువచ్చాయి. తిందారి విభాగంలో 2 వేలవోట్ల అధిక్యత సంపాదించిన శ్రీ హుస్సేన్, కిషన్‌పూర్ బిందికి తన ప్రత్యర్థి కన్నా అత్యధికంగా వోట్లు వచ్చేటంచేసి, మొత్తం అయిదు శాసనసభా విభాగాలలోను అధిక్యత సంపాదించుకున్నారు. తిందారిలో మూడవ లెక్కింపు పూర్తి అయేసరికి హుస్సేన్ తన ప్రత్యర్థిపై 4 వేలకు పైగా అధిక్యత సంపాదించారు. ఇక్కడ జనతా అభ్యర్థికి 25419 వోట్లురాగా, కాంగ్రెసు (ఐ) అభ్యర్థికి— 20,835 వోట్లు వచ్చాయి. హస్సా, తిందారిలో కలిపి జనతా అభ్యర్థికి 8810 వోట్లు ఎక్కువ వచ్చాయి. ఈ రెండు విభాగాలలోను కలిపి జనతా అభ్యర్థికి 48754 వోట్లు రాగా, కాంగ్రెసు (ఐ) అభ్యర్థికి 39924 వోట్లు వచ్చాయి

కాకినాడ ఇంజనీరింగ్ కాలేజి సంఘటనలు : విద్యార్థి నాయకుని వివరణ

కాకినాడ, డిసెంబరు 6 : కాకినాడ ఇంజనీరింగ్ కళాశాలలో జానియర్ స్టూడెంట్సు సీనియర్ విద్యార్థి రాగింగ్ పేరులో కొట్టాడని కొన్ని పత్రికలు ప్రచురించాయి విద్యార్థి నాయకులు శ్రీ ఎం. రమేష్, శ్రీ సంపూర్ణరావు ఒక ప్రకటనలో ఖండించారు.

అవ్యాయమైన రీతిలో జరిగే విద్యా నిదానాన్ని రూపుమాపడం కోసం దేనికైనా సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. ఇక నుండి ఇలాంటి గొడవలు జరగకుండా జూనియర్లకు విద్యార్థి నాయకులు తీవ్రంగా హెచ్చరిక జరుపుతున్నారని కూడా వారు తెలియజేశారు.

ప్రొఫెసర్ జేనాడు ఒక లెక్చరర్ ఒక సీనియర్ విద్యార్థిని విద్యాక్షేత్రంగా తిట్టారని, దానిపై ప్రిన్సిపాల్ వద్దకు విద్యార్థులు వెళ్లగా ఆయన పట్టనట్లు పూరుకున్నారు, కళాశాల ఉపాధ్యాయ బృందం ఉత్తర్వాన్ని వ్యతిరేకించి ఎవరూ పోజరుకాలేదని, తర్వాత కాలేజి, హాస్టళ్లను మూసివేసేందుకు అకాడమిక్ కమిటీ నిర్ణయించిందని, విద్యార్థి నాయకులు వివరించారు.

అంధ్రలో డి. డి. టి కి ఎదురు తిరుగుతున్న మలేరియా దోమలు

న్యూఢిల్లీ, డిసెంబరు 6.: ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో హెచ్చు ప్రాంతాలలో మలేరియా దోమలు డి. డి. టి. ప్రభావానికి ఎదురు తిరుగుతున్నాయని, నేడు రాజ్యసభలో ఆరోగ్య శాఖ సహాయ మంత్రి శ్రీ జగదంబి ప్రసాద్ యాదవ్ తెలియజేశారు.

డి. డి. టి. లేదా ఇతర క్రిమిసంహారిణులకు ఎదురు తిరుగుతున్న దోమలు గల ప్రాంతాల హెచ్చులను గుర్తించడానికి పర్యాప్త జరుగుతున్నదని ఆయన తెలిపారు.

మలేరియా వక్టర్ దోమలు డి. డి. టి.కి ఎదురు తిరుగుతున్న ప్రాంతాలకు ఇతర క్రిమిసంహారక కొషధాలు సరఫరా చేయబడుతున్నాయి అని ఆయన అన్నారు.

శ్రీ వైద్యనాథఅయ్యరుకు ఒంగోలులో ఘనంగా వీడ్కోలు

ఒంగోలు, డిసెంబరు 6: [illegible] పదవీ విరమణ పొందుతున్న కార్యక్రమం ఒంగోలు [illegible] ఏర్పాటులు నిర్వహించారు. [illegible] సభలో, బహిరంగ వర్గాల ప్రజల ప్రయోజనార్థం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలుపరిచడంలోను తమతో సహకరించిన జిల్లా అధికారులందరికీ కలెక్టరు శ్రీ ఆర్. వి. వైద్యనాథ అయ్యర్ అభినందించారు.

శ్రీ అయ్యర్ హైదరాబాదుకు బదిలీ అయిన సందర్భంగా ఏర్పాటు చేయబడిన వీడ్కోలు కార్యక్రమంలో శ్రీ అయ్యర్ ప్రసంగించారు.

కలెక్టరు జిల్లాకు చేసిన సేవలను ఎస్. ఎస్. డి. ఎ. ప్రాజెక్టు అధికారి శ్రీ డి. సీతా [illegible] ఎస్. [illegible] ఉద్యోగ సంఘాల [illegible] శ్రీ టి. వి. [illegible] జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ సి. ఎం. నర్సయ్య, [illegible] శ్రీ [illegible] శ్రీ [illegible] ప్రసంగించారు.

సుమారు 500 మంది అతిథులు, అధికారులు ఒంగోలు స్టేషన్‌లో కలెక్టరుకు వీడ్కోలు చెప్పారు. (స్వ. వి)

బొంబాయి క్రికెట్ టెస్టు డ్రా: ఆట చివరిలో గలాభా

బొంబాయి, డిసెంబరు 6 : [illegible] ఇరుగు జట్టుల మధ్య [illegible] టెస్టు మ్యాచ్ [illegible] ఆట చివరిలో [illegible] ఇంగ్లాండు [illegible] ఏడు వికెట్లు లేదాలో విజయం సాధించింది.

[illegible] క్రికెట్ [illegible] ఆటరోలో [illegible] ఇంగ్లాండు [illegible] ఆస్ట్రేలియా [illegible] ఏడు వికెట్లు లేదాలో విజయం సాధించింది.

డెవిస్ కప్

అహ్మదాబాద్, డిసెంబరు 6 : భారత్ జరిగిన డేవిస్ కప్ టెన్నిస్ టూర్నమెంటులో క్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ పేస ఇండోనేషియాపై 3—0 స్కోరుతో అధ్యక్షతను సంపాదించి సెమీ ఫైనల్స్‌కు సులభంగా చేరుకొన్నది.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి వ్యాఖ్య
పతేపూర్ ఉపఎన్నిక పలితం ప్రజాస్వామ్య శక్తుల విజయం

లక్నో, డిసెంబరు 6: ఫతేపూర్ లో జనతా అభ్యర్థి విజయం ప్రజాస్వామికశక్తుల విజయం అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌నరేశ్‌యాదవ్ నిన్న వ్యాఖ్యానించారు. జనతా అభ్యర్థి శ్రీ హుస్సేన్ విజయం ప్రజాస్వామ్య మార్గాల ఎడ ప్రజల అచంచల విశ్వాసం పునరుద్ఘాటింపబడిందన్నారు ఆయన. ఈ ఎన్నిక ఫలితాలు కేంద్రంలోను రాష్ట్రంలోను జనతా ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు సరియైనవని ఋజువు చేస్తున్నాయన్నారాయన.

ప్రజలు ప్రజాస్వామ్య వ్యతిరేక పార్టీని సహించరని, అది తిరిగి అధికారంలోకి వచ్చేందుకు వోటు చేయరని మనస్తేపూర్, ఫతేపూర్ ఎన్నికల ఫలితాలు ఋజువు చేస్తున్నాయని ఉత్తర ప్రదేశ్ కార్మిక శాఖమంత్రి శ్రీ రామాశంకర్ కవుశిక్ అన్నారు.

పతేపూర్ ఎన్నిక వోట్ల వివరాలు

మొత్తం వోటర్లు 645360.పోలైన వోట్లు 29175. చెల్లిన వోట్లు 273233. చెల్లని వోట్లు 5942.

గెలుపొందిన జనతా అభ్యర్థి శ్రీ లియాకత్ హుస్సేన్‌కు వచ్చిన వోట్లు 130621. కాంగ్రెసు (ఐ) అభ్యర్థి శ్రీ ప్రేమదత్ తివారికి వచ్చిన వోట్లు 100555. లోక్‌దళ్ అభ్యర్థి శ్రీ ఉపేంద్రపాల్‌సింగ్‌కు వచ్చిన వోట్లు 7198. ఇండిపెండెంట్లు శ్రీయుతులు (ప్రియదర్శక యాదవ్)1268 సురేశ్‌చంద్ర (3930) డా. సత్యనారాయణ (3602) ఉమాశంకర్‌బాజపాయ్ (2958) నాథీలాల్ (2531) జగేలాల్ (1937) నాన్కిజె. పాల్ (1840) మహబీర్‌ప్రసాద్ (185) డా. రమణి (1526) భోలాలాల్ (1250) కాశీప్రసాద్ (842) గార్లు. కాంగ్రెసు అభ్యర్థి రవీంద్ర ప్రతాప్‌సింగ్ ధరావత్తును కోల్పోయారు.

నర్సాపూర్ తాలూకా కార్యాలయం దగ్గర ఎన్. జి. ఓలరిలేనిరాహారదీక్ష

నర్సాపూర్, డిసెంబరు 6 : తమ కోర్కెలను అంగీకరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనగా ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం [హైదరాబాద్] యిచ్చిన ఆదేశం మేరకు నర్సాపూర్ తాలూకా కార్యాలయం దగ్గర ఎన్. జి. ఓ. లు రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ రోజు దీక్షయం 6 గంటలకు రిలే నిరాహార దీక్ష ప్రారంభమైంది. ఈ రోజు నిరాహార దీక్షలో ఈ క్రింది పేర్కొనబడినవారు పాల్గొన్నారు:

శ్రీయుతులు కె. వి. రాఘవాచారి, పి. సోమిరెడ్డి, జి. వెంకటరావు, జి. సూర్యారావు, ఎం. డి. గులాం మొహిద్దిన్, కె. పరమేశ్వరమూర్తి, పి. కె. దీనబంధు, శ్రీమతి కె. వెంకటనరసమ్మ, కుమారి వి. రుక్మాబాయి పాల్గొన్నారు. రిలే నిరాహార దీక్ష రేపు కూడా కొనసాగుతుంది.

ఉద్యోగులందరికీ పనుతిన బోనసులో 20 శాతం తాత్కాలిక సహాయం, వృత్తి పన్ను తొలగింపు, రహస్య ఫైళ్ల విధానం తొలగింపు, పదవీకాలాన్ని 58 వీళ్లకు పెంచడం, పదవీ విరమణ చేసిన తర్వాత ఉద్యోగులందరికీ రు. 10 వేల బ్రహ్మాండ చెల్లించడం మొదలైనవి వారి కోర్కెలలో ముఖ్యమైనవి.

పోస్టాఫీసు, టెలిఫోన్ ఎక్ఛేంజీలపై రిజర్వేషన్ వ్యతిరేకుల దాడి

పట్నా, డిసెంబర్ 6 : రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న ఒక గుంపు నిన్న బేగూసరాయ్ జిల్లాలో బరౌనీ పోస్టాఫీసుమీద, టెలిఫోన్ ఎక్ఛేంజీమీద దాడిచేసి అధికార పత్రాలను, ఫర్నిచర్‌ను, కొన్ని పరికరాలను ధ్వంసం చేశారని సే డిక్కడకు తెలియవచ్చింది.

గుంటూరు ఉపాధ్యాయ శిక్షణా కళాశాల సమాజ సేవా కార్యక్రమం

[ఆంధ్రపత్రికప్రతినిధి]

గుంటూరు, డిసెంబరు 6 : గుంటూరు లోని ఉపాధ్యాయ శిక్షణ కళాశాల ఎ. ఎల్. కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ చేపట్టబోయే 12 ప్రాథమిక పాఠశాలలకు బోధనా, సాధనా సామగ్రిని ఉచితంగా ఇచ్చింది. ఈ సందర్భంగా జరిగిన సభలో గుంటూరు మునిసిపాలిటీ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఇంద్రకిశోర్, రాష్ట్ర శాసన సభ్యుడు శ్రీ లింగంశెట్టి ఈశ్వరరావు పాల్గొన్నారు. సమాజ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. ప్రిన్సిపాల్ డా. టి. జి. ఆర్. ప్రసాద్ ఈ కార్యక్రమం విశేషాలను వివరించారు.

Mysolite
lighting fixtures
for better light and longer life
for domestic industrial and street lighting
Street light
Industrial light
Decorative light
Commercial light
Domestic light
MP/2/78
MYSOLITE PRODUCTS
BANGALORE, 560 026
Tel : 28346, 69177

ఆపరేషన్ లేకుండానే మూలవ్యాధి నయం చేసుకోండి అద్వితీయమైన ఔషధంతో దురద, బాధ పోగొట్టుకోండి

న్యూయార్క్—వైద్య విజ్ఞాన ప్రపంచం ఓ కొత్త ఔషధాన్ని కనుగొంది. దీనితో మూలవ్యాధి రోగుల్లో అధిక సంఖ్యాకులకు ఆపరేషన్ అవసరం లేకుండానే నయమైపోతుంది. ఎంతోమంది వ్యాధి గ్రస్తుల విషయంలో 'అత్యంతాశ్చర్యకరమైన సత్ఫలితాలను' దాన్ని నిరూపించాయి. ఎంతో కాలంగా బాధ పడుతున్న వారికి కూడా బాధా, దురదా త్వరగా తగ్గిపోయి దెబ్బ తిన్న కండరాలు నయమై, మొలలు ముడుచుకు పోతున్నాయని అంటున్నారు

ఈ కొత్త ఔషధం ప్రెసరేషన్ హెమ్ అయింట్‌మెంట్ — మొలలుముడుచుకు పోయేలా చేసి దురద, మంటల నుంచి ఉపశమనం కలిగించడమే కాక, జారి చేసి ఎక్కువ బాధ లేకుండా విశేషనను అయ్యేటట్టు చేస్తుంది

ప్రెసరేషన్ హెమ్ 30 గ్రా., 50 గ్రా. ట్యూబులలో ఆర్డరేషర్‌తోనవా అన్ని మందుల షాపుల్లోనూ దొరుకుతుంది



ఉచితం ! మూల వ్యాధి గురించిన సమాచారాన్ని తెలియజేసే ఒక చిన్న పుస్తకం ఉచిత ప్రతికోసం (25 పై. స్టాంపులు ఖర్చు) నేరే ఈ చిరునామాకు వ్రాయండి - డిపార్ట్‌మెంట్ P.H — 50B. పి. ఓ. బాక్స్ 10133, బొంబాయి-400 001.

193 PH 72 Tel

తమ అనుయాయులతో దేశాయ్ చరణ్ సింగ్ సంప్రతింపులు

న్యూఢిల్లీ, డిసెంబరు 6 : ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయి మొన్న తాను శ్రీ చరణ్ సింగ్‌తో జరిపిన చర్చల ఫలితాన్ని గురించి నిన్న తన సీనియర్ మంత్రివర్గ సహచరులు కొందరితో చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ చర్చల అనంతరం, మంత్రివర్గ సమావేశం ప్రారంభం కాగానే కొద్ది సేపటికి ఉక్కు, గనుల శాఖా మంత్రి శ్రీ బిజూ పట్నాయక్ మాజీ దేశీయాంగ మంత్రి శ్రీ చరణ్‌సింగ్ గృహానికెళ్లి 15 నిముషాలు ఆయనతో చర్చలు జరిపారు.

శ్రీ పట్నాయక్, శ్రీ చరణ్‌సింగ్‌కు ఏమైనా సందేశం అంత జేసినదీ లేదనీ ఇంకా తెలియలేదు. శ్రీ చరణ్‌సింగ్ శ్రీ దేశాయితోమొన్న జరిపినచర్చలలో మంత్రివర్గంలో శ్రీ చరణ్ పునఃప్రవేశించేందుకు ఆయనకు లభించే స్థానం, శాఖ విషయంలో అంగీకారం కుదరలేదని తెలుస్తున్నది.

నిన్న శ్రీ చరణ్‌సింగ్‌తో, శ్రీ పట్నాయక్ చర్చలు జరిపాక ఉభయులు విశేషరుల ప్రశ్నలకు సమాధానం యివ్వడానికి నిరాకరించారు.

శ్రీ చరణ్‌సింగ్ ఏమీ ప్రకటన చేయరని శ్రీ పట్నాయక్ అన్నారు.

మొన్న ప్రధానమంత్రితోపాటు పార్టీ సీనియర్ నాయకులతోను చర్చలు జరిపిన పార్టీ అధ్యక్షుడు శ్రీ దండ్రపాల్ నిన్న కూడా తనకృషి కొనసాగించారు. ఆయన పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీ సదానందేశ్‌ముఖ్, శ్రీ రామకృష్ణ హెగ్డేలతో సమావేశం జరిపారు.

శ్రీ మొరార్జీదేశాయితోపాటు జరిపినచర్చలు విషమయిన దశిమిలా శ్రీ చరణ్‌సింగ్ నిన్న రాత్రి తన సహచరులతో సుదీర్ఘమయిన చర్చలు జరిపారు.

శ్రీ చరణ్‌సింగ్ నివాసంలో ఈ సమావేశం ప్రారంభం కాగానే కొద్ది సేపటికి ఉక్కు, గనుల శాఖా మంత్రి శ్రీ బిజూ పట్నాయక్ అక్కడకు వచ్చారు. మంత్రివర్గ సమావేశానికి హాజరయిన తర్వాత ఒక రాజీ ప్రతిపాదనలో జనతా ఆయన అక్కడకు వచ్చి పుండవచ్చునని భావించబడుతోంది.

విలేకరుల ప్రశ్నలకు సమాధానం యిస్తూ దాదాపు శ్రీ పట్నాయక్, శ్రీ సింగ్‌లు యిద్దరూ నిరాకరించారు. మీ (పత్రికలు పట్నాయక్‌కు చేయండి అని చరణ్‌సింగ్ అనగా, చౌధురి సాహెబ్ అడగండి అని పట్నాయక్ తప్పించుకున్నారు.

మొన్న శ్రీ చరణ్‌సింగ్ విడుదల చేయ సంకల్పించిన ప్రకటనను గురించి ప్రశ్నించగా ఆ ప్రకటన చేయబడడం లేదని శ్రీ పట్నాయక్ అన్నారు.

శ్రీ చరణ్‌సింగ్ యింటివద్ద జరిగిన సమావేశానికి శ్రీయుతులు 'రాజనారాయణ్, రాజిరే, ఎస్. ఎస్. మిశ్రా, నరేంద్రసింగ్, పలువురు పార్లమెంటు సభ్యులు హాజరయ్యారు.

బల్గేరియాతో ఈజిప్టు దౌత్యసంబంధాలు రద్దు

కైరో, డిసెంబరు 6: ఈజిప్టు, బల్గేరియాతో దౌత్య సంబంధాలు తెంచుకోవాలని నిర్ణయించినట్లు ఇక్కడ ప్రకటించబడింది.

మొన్న ఇక్కడ బల్గేరియా దౌత్యకార్యాలయంలో జరిగిన కాల్పుల ఘటిమిలా ఈ నిర్ణయం జరిగింది.

సోఫియాలోని ఈజిప్టు రాయబారిని దేశం విడిచి వెళ్లి పోవలసిందిగా బల్గేరియా కోరిందని, కైరో నుంచి తమ రాయబారిని కూడా ఏలిపించిందని మధ్యప్రాచ్య వార్తా సంస్థ తెలిపింది.

వ్యవసాయ ధరల సంఘం నివేదిక పరిశీలన: మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 6 : కేంద్రమంత్రి వర్గం నిన్న రబీ పంటలకూ తదితర వ్యవసాయ వస్తువులకు ధరల నిర్ధారణపై వ్యవసాయ ధరల సంఘం నివేదికను చర్చించి అందలి నిబంధనలు పరిశీలించి నివేదించటానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది.

రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం అధ్యక్షులుగా ఉండే యీ ఉపసంఘంలో, ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్, వ్యవసాయ సహకారశాఖ మంత్రి శ్రీ సూర్‌జిత్‌సింగ్ బర్నాలా ఉన్నారు.

ఆసియా క్రీడోత్సవాలు

1982 సంవత్సరంలో ఆసియా క్రీడోత్సవాలకు ఆతిథేయ దేశంగా వ్యవహరించుటకు కేంద్రమంత్రివర్గం నిన్న రాత్రి నిర్ణయించినట్లుగా తెలుస్తోంది.

1952లో ప్రథమ ఆసియా క్రీడోత్సవాలకు భారతదేశం ఆతిథేయ దేశంగా వ్యవహరించింది. భారత్‌లో యీ క్రీడోత్సవాలు మళ్లీ జరిపితే రెండవసారి అవుతుంది. ఈ ఉత్సవాలకు ఆతిథ్యం ఒకసారే దేశంగా పుండవలసిందిగా, ఆసియాలో లోగడ అభ్యర్థన జరిగింది గాని అందుకు అయే విపరీతమైన ఖర్చు దృష్ట్యా భారత ప్రభుత్వం కష్టంతోనే నిరాకరించింది. భారత్‌లో 1982 ఆసియా క్రీడోత్సవాలు జరిగే స్థలంగురించి నిర్ణయంకాలేదు. కాని ఢిల్లీలో జరిగే అవకాశాలు బాగావున్నాయి. ఉత్సవాల నిమిత్తం అనేక స్టేడియాలు నిర్మించవలసి ఉంటుంది.

ఈ క్రీడలకు సంబంధించిన బడ్జెటు యెల్లడించబడలేదు. సుమారు రు 25 కోట్లు మేరకు ఉంటుందని భావించబడుతున్నది.

గుంటూరు హిందూ కళాశాల వద్ద అల్లర్లు: బస్సులపై రాళ్లవర్షం

(ఆంధ్రపత్రికప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 6: నేటి ఉదయం ఇక్కడ హిందూ కాలేజీవద్ద జరిగిన అల్లర్ల ఫలితంగా రెండు గంటలకు పైగా రాళ్ల పోలకు అంతరాయం కలగడం పోలీసులు, నిన్న గుంపులను చెదరగొట్టడం హిందూ కాలేజికి సెలవు ప్రకటించడం జరిగింది. ఈ అల్లర్లలో ఎవరు గాయపడ్డ వల్లనే కొన్ని బస్సులు దెబ్బ తిన్నాయి కూడా.

నిన్నటి హిందూ కాలేజిముందు జరిగిన ఒక ప్రయివేటు బస్సు ప్రమాదంలో పరిమి వెంకట ఆత్రేయులు అనే విద్యార్థికి బలమైన గాయాలు తగిలాయని పోస్టర్ అంటించిన డ్రైవరుపై అధికారులు దాడి చర్య తీసుకోలేదని అటుపై ఆ బస్సును [illegible] తున్నారని విద్యార్థులు చేసిన ఆరోపణలు చివరికి ఇది వారి అలు అల్లర్లకు దారి తీసింది. ఒక బస్సును ఉద్రవుల్యులు రాళ్లు కుళ్లు వాటిని వద్దకు తీసుకు వచ్చి అటుపు కూడా జరిగింది.

విద్యార్థులు మార్కెట్ సెంటరు వద్ద ఒక బస్సు రూట్ బస్సును ప్రారంభించి అక్కడ తగులబెట్టి ప్రదర్శించగా పోలీసులు వారిని చెదరగొట్టారు. అప్పటికే ఇదే కొంతసేపు ధ్వంసం చేయబడింది.

గుంటూరు పాలిటెక్నిక్‌ను మూయలేదని ప్రిన్సిపాల్ ప్రకటన

గుంటూరు, డిసెంబరు 6: గుంటూరు లోని పాలిటెక్నికల్ కళాశాలలో మూడవసంవత్సరం విద్యార్థులకు మాత్రమే డిసెంబరు 4 వ తేదీనుండి జనవరి రెండవ తేదీవరకు శలవు ప్రకటించి బడింది వారిని మాత్రమే హాస్టలు ఖాళీచేసి వెళ్లవలసిందిగ ఆదేశింపడం జరిగిందని కళాశాలను మూసివేయలేదని కళాశాల ప్రిన్సిపాల్ నేడిక్కడ పత్రికా ప్రకటనలో తెల్పారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం విద్యార్థులు తరగతులకు హాజరుకావాలనుకుంటే హాజరుకావచ్చునని రెండవ సంవత్సరం విద్యార్థులకు సుమారు సెమిస్టర్ పరీక్షలు డిసెంబరు 12వ తేదీ నుంచి 18వ తేదీవరకు జరుగనుండి ఉన్నవని అడుగుతున్నారు.

అన్ని తరగతుల పాలిటెక్నిక్ విద్యార్థులు డిసెంబరు 26వ తేదీనుంచి సమ్మెచేస్తున్నారు, ఇదేగాక ప్రిన్సిపాల్ పరీక్షలకు విద్యార్థులు హాజరు కావడం పిలుపునిచ్చారు.

పొగ్గు ధరల పెంచే ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, జనవరి 6: బొగ్గు ధరల పెంపుదలకు సంబంధించి ఒక సంఘం సిఫారసు చేసింది. ఆ పెంపుదలకు సంబంధించిన సిఫారసులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని ఇంధనం శాఖ మంత్రి శ్రీ పి. రామచంద్రన్ వేడు లోక్‌సభలో చెప్పారు.

ప్రస్తుతం గల బొగ్గు కంట్రోలు ధరలు ఉత్పత్తి ఖర్చులకు సరిపోవడంలేదని శ్రీ డి. ఎన్. తివారీ ప్రభృతుల అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ వివరించారు.

APSRTC
THE Rs. 16-LAKH BUS STATION COMPLEX AT KHAMMAM
INAUGURATION
By
Dr. M. CHANNA REDDY
Chief Minister, Andhra Pradesh
Today at 6-10 p. m.
Sri A. VENGALA REDDY
Minister for Transport, Andhra Pradesh
will be the Chief Guest
Sri P. NARSING RAO
Chairman, A. P. S. R. T. C.
will preside

Under its massive passenger amenities programme, A.P.S.R.T.C. has taken up the construction of a number of Bus Station Complexes with modern facilities at different places in the State. In Khammam district, three Bus Stations have already been constructed at Sattupalli Kothagudem and V. M. Banjar.

The completion of the Rs. 16-lakh Bus Station Complex at Khammam (1st stage), indeed, marks another milestone in our effort towards better passenger amenities.

Construction of Bus Stations at Bhadrachalam, Yellandu, Aswaraopet, Palwancha, Tallada and Wyra is also progressing rapidly. It is proposed to construct Bus Stations at Madhira, Jamalpuram, Boorgampadu and Kalluru also.

YOUR TRAVEL COMFORT IS OUR MOTTO.

ANDHRA PRADESH STATE ROAD TRANSPORT CORPORATION
Mushirabad, Hyderabad-500 020.
ASRTC/78

ఉద్యోగాధిపతులారా!

వేతనాలు చెల్లించేటప్పుడు పన్ను రాబట్టుకోండి!

మీ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేప్పుడు చిత్తశుద్ధి కలిగిన ఆదాయం పన్నును మూలంలోనే రాబట్టు కోండి.

ఈవిధంగా రాబట్టిన పన్నును ఒక నెలలోగా కేంద్ర ప్రభుత్వానికి జమ కట్టండి. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వీ కార్యాలయంలోగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా ప్రభుత్వ లావాదేవీలు చూసేదాని సబ్సిడియరీలోగాని, ఆ పూర్తి పన్నుచెల్లింపునకు స్వీకరించే అధికారాన్ని పొందిన నిర్దిష్ట పబ్లిక్ రంగం బ్యాంక్ వీ శాఖలోగాని పన్ను జమ కట్టండి. ఇందుకు సంబంధించిన చలాన్ ఫారం నం. 191ని మీ ఆదాయం పన్ను అధికారివద్ద పొందవచ్చు.

ఆ సంవత్సరములో వేతనంనుంచి ఈ నిబంధనలోని పన్నును రాబట్టి పన్ను మీ ఉద్యోగులకు ఫారం నం. 16 లో ఒక సరి పి కేట్ ఇవ్వండి.

వెలువరి రిటర్నులను నిర్ణీత ఫారము నం. 21లోను, వార్షిక రిటర్నును ఫారం నం. 24 లోను సమీపంలో మీ ఆదాయంపన్ను అధికారికి పంపండి.

పన్నును క్రమంగా రాబట్టి, దానిని జమ కట్టడంలో చట్టాన్ని అనుసరించకపోతే మీరు శిక్షార్హులవుతారు.

పన్నులు సరిగా చెల్లించండి - దేశాన్ని శక్తివంతం చేయండి

జారీ చేసినవారు:
డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్ (రిసర్చ్, స్టాటిస్టిక్స్ & పబ్లిసిటీ)
ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్
న్యూఢిల్లీ — 110001

davp—78/348

గంటల పంచాంగం

శ్రీకరయుక్త వామనం.మార్గశిర్షబ.అష్టమి: గురువారం

1978వ సం. డిసెంబరు 7 గురువారం సూర్యోదయం: సా 5.21, సూ. భా. లా. 3.40, వర్జ్యం: ప.10.35 మొదలు 12.08 వరకు.

1978వ సం. డిసెంబరు 8 శుక్రవారం సూర్య: ఉ. సమయం: సా. 4.15, ఉ.భా. లా.3.24, వర్జ్యం: ప. 1.10 మొదలు 2.45 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
1938 – 1972

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరవరించిన
వరమన యప్రియమునవ మనంబునకగుదా
పొరుంబడ నవి నీయకునికి
వరాయణము పరమధర్మవదములకెల్లన్
(మహాభారతము)

శ్రీకరయుక్త వామనం.మార్గశిర్షబ.అష్టమి గురువారం

బజిత్‌పూర్ అత్యాచారాలు

బీహారులోని బెగూసరాయి జిల్లాలో బజిత్ పూర్ అనే గ్రామంలో నవంబరు 19 నాడు అత్యాచారాలు కొన్ని జరిగాయి. ఒక పెద్ద భూస్వామి సుమారు 400 మంది దుండగులని అక్కడ ఉండే హరిజనులు, ఇతర వెనుకబడిన కులాలకి చెందిన వారి మీదకి ఉసిగొల్పినట్లు చెప్పబడు తోంది దుండగులు ఒక పురుషుడిని చంపారు. కొందరు ఆడవారిని చెరిచారు. సుమారు ఏడు గంటలపాటు గూండాలు విజృంభించినప్పుడు పోలీసు వారు చర్య తీసుకొనకుండా ఉండటానికి కారణాలు ఏవో ఉండవచ్చు. కాని, దీని వలన అధికారుల అశక్తత బయటపడుతోంది. ఆశక్తత కాక పోతే, అధికారులు దుండగులతో లాలూచీ పడ్డారని అనుకొనాలి. అంతా జరిగిన తరువాత నింద్రుతులు వెళ్లి పోలీసులకి లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో కొందరు సునాయాసంగా జామీను తెచ్చుకొనగలిగారు. వారిని అధికారులు అంత తేలికగా ఎందుకు వదలివేశారో అర్థం కావటంలేదు. భీభత్సాలు జరిగిన రెండు వారాలకి ఒక సభలో దేశీయాంగ సహాయ మంత్రి తాము, కమిషనర్, జిల్లా మేజిస్ట్రేటుల రిపోర్టుల కోసం ఎదురు చూస్తున్నట్లు ఒక ప్రకటన చేశారు. నేరాలు జరిగిన వెంటనే చర్యలు తీసుకొనక పోతే వాటిని జరిపిన వారిలో నిర్లక్ష్యం, వాటికి గురి అయిన వారిలో నిస్పృహ పెరగక మానవు. నేరస్తులని శిక్షిస్తామని ప్రధాన మంత్రి అభయం ఇచ్చారు. వీరి అభయాన్ని ఎందరో తేలికగానే తీసుకున్నారు. బీహారులో శాంతి భద్రతలు బాగా లోపించినట్లు చెప్పబడుతోంది. లైసెన్సులు లేకుండా తుపాకులు కలవారు ఎందరో ఉన్నారు. ముఖ్య మంత్రి శ్రీ ఠాకూర్ ఈ విషయంలో స్వయంగా కల్పించుకొని తగిన చర్యలు తీసుకొనగలరని ఆశించాలి.

ఇందిరాగాంధీ పార్లమెంటులో పునఃప్రవేశం

శ్రీమతి ఇందిరాగాంధి పార్లమెంటు సభ్యురాలైనంతో ఒకటా పార్టీలోనూ, కాంగ్రెస్ పార్టీలోనూ ఇతర రాజకీయ పక్షాలలోనూ సంచలనం కలిగింది. కేంద్ర ప్రభుత్వ కార్యకలాపాలలోనూ పార్లమెంటులోనూ అమె విజయం పెద్ద మార్పేమీ కలిగించక పోయినా, అమె ప్రతికూల పార్టీలు మాత్రం లంచలు పడుతున్నారు. ఈ సమయంలో మొదలా ఈ పార్టీల వారు ఆత్మ పరిశీలన కార్యక్రమాలోగ్రెందిరగాంధీ పడుతున్న పాట వాస్తవం. జనతా పార్టీ వారు నాలుగు రోజుల పాటు ఉజ్జయిని నగరంలో రహస్య గోష్ఠి జరుపుకున్నారు. ఫలితాలేమీ బయట పడక పోయినా కొంత అవేశంలో దుమ్ము దులుపుకున్నారు. అలాగే స్వర్ణసింగ్ నాయకత్వాన నామ మాత్రంగా నడుస్తున్న కాంగ్రెస్‌వర్గం ఢిల్లీలో ఉపన్యాసాలతో రెండుమూడు రోజుల పాటు జరుపుకుని కడుపులోని బాధను వెళ్లగక్కుకున్నట్లు స్పష్ట మవుతోంది. ఈ సమావేశం ఫలితంకూడా ఇదిమిద్దమని తేల్చుకోలేని అనిశ్చిత స్థితిలోనే ఉన్నది.

ఇందిరాగాంధి పార్లమెంటులో ప్రవేశిస్తే ప్రస్తుతమున్న పార్టీలలో వికేంద్రాలు పుడతాయని, గత 20 ఏండ్లుగా అమె జాతకాన్ని పరిశీలించిన వారు వూహిస్తూనే ఉన్నారు. ఆ అభిప్రాయంలో సత్యమున్నదని బుజువు అవుతోంది. అమె తన విజయాన్ని గురించి అంతగా అల్లాడించుకోలేదు గాని, కాంగ్రెస్ ఐక్యత అంటూ కనుసైగలు చేసింది. ఎమర్జెన్సీ కాలంలో తాను చేసిన ఘోర అపరాధాలు కామ కించిత్తయినా పశ్చాత్తాపాన్ని ప్రకటించకుండానే, కాంగ్రెస్ ప్రకటించకుండానే, కాంగ్రెస్ ఐక్యమవ నినాదాన్ని గాలిలో వదిలిచ్చింది. దానితో చాలామంది ప్రముఖులైన కాంగ్రెస్ 'వాయకులు' అమెవైపుకు మొగ్గుతున్నారు. గత ఎన్నికల నాటినుంచి మనవ ముద్రాపక్షుడైన శ్రీ బహ్మానందరెడ్డి ఆయన భక్తులు కాంగ్రెస్ ఐక్యతకు తానుకూల మంటున్నారు. అలాగే దక్షిణ వాయకుడుగా చెలామణిలోనున్న పి. మహబ్మాణ్యం కూడా ఆ నినాదానికే తలగ్గుతున్నాడు. ఇందిరాగాంధిలెక్కలో కాంగ్రెస్ ఐక్యత మంటే, కాంగ్రెస్ వారంతా తన వెనుకకు చేరడమనే అర్థం. ఒక్క చవాన్ ఆంటోనీలు మాత్రం ఈ ఐక్యత నిరాదానికి తోడదలేకపోతున్నారు. అందుచేత స్వర్ణసింగ్ కాంగ్రెసులో మరొక చీలిక ఏర్పడడం తప్పదనే కనపడుతుంది.

మొరార్జీ వారంలో, అమె ప్రధానిత్వంలో, అక్షరాల అమె చేతి క్రింద పని చేసి, అమె చెప్పిన అకార్యాలన్నీ చేసిన సుబ్రహ్మణ్యం, బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు, సి కిషన్ ముందు తమ అశక్తతను, ధైర్య శూన్యతను వెల్లడించారు. వారిపాత్రాలు ఇందిరాజీ స్వార్థ పరత్వాన్ని అక్రమపర్యవసాన స్పష్టంగా నిరూపించాయి. అలాంటి పెద్ద మనుష్యులు ఇందిరా గాంధిలో ఏ విధమైన మార్పు లేక పోయినా అమె వెనుకాల పడడం నైతికపతనమని చెప్పాలి. రాజకీయాల్లో నైతిక దేమిటనే వారి కొక సమస్యోదయం.

తమ శిష్యుడి మీదనపడివుల సలంకరించి, అజ్ఞాత వాసంలో కెళ్లిన ఈ ప్రముఖులలో ఇంత శీఘ్రమైన మార్పు రాజధానికి కారణం లేక పోయి. వారికి స్వయంగా అధికార వాంఛ లేకపోవచ్చును. దాని వారి నాశ్రయించుకున్న భక్తులు అధికార శూన్యమైన పార్టీలలో ఉండి తమ వ్యక్తిత్వాన్ని నిరూపించుకోగలిగిన వారు వారు. కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించిన తర్వాత కాంగ్రెసులో చేరిన వారెక్కువ మంది ఆ వర్గంలో ఉన్నారు కనుక వారి ఒత్తిడి వల్ల కూడా బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు ఇందిరమ్మ వెనుక చేరితే ఆశ్చర్య పడనక్కరలేదు. 1977 నాటి పార్లమెంటు ఎన్నికలను పరిశీలించినా, 78 నాటి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పరిశీలించినా, దక్షిణ దేశంలో కాంగ్రెస్ అంటే ఇందిరమ్మ బలమనే చెప్పాలి. అమె అధికారంలో ఉండగా పేద ప్రజలకు ప్రత్యక్షంగా లభించిన సౌకర్యం చెప్పుకోదగినంత లేక పోయినా ప్రతిక్షణంలో ఉండి చేస్తున్న నాగ్దానాలు పేద ప్రజలను భ్రమ పెట్టడంలో ఆశ్చర్యమేమీ లేదు. అందులోనూ ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాలలో ఇందిరా కాంగ్రెస్ పరిపాలన సాగుతున్నప్పుడు, కేంద్ర ప్రభుత్వం పేదలకు చేసే సహాయం కూడా రాష్ట్ర ప్రభుత్వం కాతాకే జమ కట్టుకుంటారు. పేద ప్రజలు, ముఖ్యంగా వెనుకబడ్డ కులాల వారు. కనుక స్వాతంత్ర్యానంతర కాంగ్రెస్‌వారు ఇందిరమ్మకూ జయ్ అనగలరు. ఏ ప్రమాదం వల్ల నైనా ఈ ప్రభుత్వాలు నశిస్తేనే కాని ఇందిరమ్మ ఓటమి పాలోయిన అనంతరం ఆమెకు కుడ్యంలోకి పరుగెత్తుకొస్తారు. ఎన్నో అవకతవకలైన చర్యలను చేసిన ఇందిరమ్మ వెనుక చేరి ప్రజలు ఎన్నారంటే దానికి సంఖ్యాబలం లేని కృషికే స్వాస్థ్యపరత్వమే.

ఈ జనతాపార్టీ వారి సమావేశాలను గురించి ఆలోచిస్తే వారి వ్యవహారం ఎక్కడున్నదో దువ్వటి అంటే వేసుకొంటనే అన్నట్లున్నది. మొరార్జీభాయి, చరణ్‌సింగ్‌ల మధ్య అభిప్రాయభేదం ఆయకుక్కున్నట్లు కనుబడదు. ఆయన్కోసుకుండా రాజనారాయణ తన చేయి అడ్డు పెడుతూనే ఉన్నారు. గతంలో చరణ్ సింగ్ లాంటివారు విరిగే వరకు విరగ్గొట్టేవు. శత్రు చికిత్సకుడు దుష్టాంగంబు ఖండించినట్లు చేద్దామనుకున్న మొరార్జీకి అంత బలమున్నట్లు కనుపించదు. నిర్దయకీ సంధి కుదిరితే నిష్కార్య చర్యకు తీసుకోగల ఉన్నత పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌కు లేదు. జనతా ప్రభుత్వంలో పరిపాలకులు పరభాషల్లు చెప్తున్నా, పార్టీ లక్ష్యాలను అమలు జరుపలేక పోయినా వారిని గుంభనంగా మందలించి దారిలో పెట్టగల సమర్థత కూడా ఆయనలో కనుబడదు. పైగా పార్టీని విమర్శిస్తూ పత్రికా ప్రకటనలు చేసే బలహీనత కూడా ఆయనలో నున్నది. కనుక ఉన్నయిని రహస్య సమావేశం ఏమీ ఫలితాలను సాధించినట్లు లేదు. శ్రీ చంద్రశేఖర్, ఆయన కార్యనిర్వాహక వర్గము ఢిల్లీ నుంచి ప్రకటనలు చేయడమే కాని గ్రామం, తాలూకా స్థాయిలో నుండి పార్టీని బలపరచే ప్రయత్నములో నిమగ్నులు కాలేదు. 1967 తర్వాత సంయుక్త కాంగ్రెస్ అమలు చేసిన నామినేటెడ్ సంస్థా విధానాన్నే జనతా పార్టీ కూడా అనుసరిస్తోంది. కనుక జనతా పార్టీ క్రింద స్థాయిలలో ప్రజల ఆదరణను బలాన్ని సమకించలేక పోతున్నది. జనతా ప్రభుత్వం నిస్సందేహంగా సామాన్య ప్రజలకు స్వేచ్ఛా వాయువును పీల్చుకునే సౌకర్యాన్ని కల్పించింది. సామాజిక ఆర్థిక రంగాల్లో ఎన్నో సదుపాయాలను కూడా కలిగించింది. కాని ఆ విషయాన్ని ప్రజలకు తెలపలేక పోతున్నది. పైగా దక్షిణదేశంలోని ఇందిరా ప్రభుత్వాలు, ఇతర పార్టీ ప్రభుత్వాలు తగినంత సహకారం ఇవ్వక పోవడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం తమకడ్డు వస్తున్నట్లు అసత్య ప్రచారం చేస్తున్నారు. ప్రతిదీ పత్రికలు ఆధారం చేయగల ఆధారాలు కాటుకుపోయినవే. ఎంతా నాయకత్వం లాగ్రామ స్థాయిలో తమ బలాన్ని పటిష్టం చేసుకోవడం ప్రధాన లక్ష్యంగా ఈ పని కృషి చేయవలసి వుంది. అందుకు ఎదురు అగ్రనాయకులు అంతా ఇప్పుడు పార్టీని మేము పురుగుల్లా వేళిస్తున్నారు. దుడుసింగ్ అనారోగ్యంతో, పార్టీ ఆరోగ్యం కూడా దెబ్బ తిన్నది. ఆయన లక్షణాలు అయన తమ్ముడు రాజనారాయణ్ ఒకవేపు పార్టీని బలహీన పరుస్తుంది. ఈ సమస్యలే జగజీవన్ సింగ్ తాను పార్టీ నుంచి తప్పుకుంటే జనతా ప్రభుత్వం ఆలు నెలల్లో పడిపోతుందని ప్రకటించడం ఆయన అహంకారానికి పరాకాష్ఠ. జనతా ప్రభుత్వం తన వల్ల పతనమైతే తనకే కాకుండా దేశానికి కూడా అపకీర్తి దాయకమనిఆయన గుర్తించక పోవడం శోచనీయం. ఈ సంఘటన మధ్య సామ్యవాదుల పాత్ర, జనసంఘీయుల పాత్ర అగమ్యంగా ఉన్నది. సామ్య వాద వర్గంలో కొందరికి మొరార్జీ మీద ఆగ్రహం ఉన్నా, అందుచేత పార్టీకి ప్రమాదం తెస్తే వాళ్లకి సామరూపాలు ఉండవు. నిజానికి ఇందిరాజీకి బలం లభిస్తున్నదనటం ఈ పరిణామే కారణం. కనుక ఇప్పటికైనా మొరార్జీ, చరణ్ సింగ్‌లు, స్వకీయ ప్రతిష్ఠ పేరాశాన్ని విసర్జించి, పార్టీ ఐక్యతను సాధిస్తే జనసంఘం లేబిడి దేశానికి మంచిని చేయగలదు. భగవంతుడు వారికి ఈ శక్తిని ప్రసాదిస్తాడని ఆశిద్దాం.

* * *

నవ్యస్తిపూర్ లోక్‌సభ ఎన్నికలో జనతాపార్టీ అభ్యర్థి ప్రొఫెసర్ అజిత్ కుమార్ మెహతా 27 వేల వోట్లతో ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి తారకా సిన్హాను వోడించారు. ఈ విజయం అభ్యర్థి అదృష్టమని చెప్పాలి. బీహారు ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూరు స్థానం లో జరిగిన ఎన్నికలో ఇంత పోనీ పోనీగా జనతా గెలవడం ఒక విధంగా జనతా పార్టీ విజయమనడానికి వీలు లేదు. గత ఎన్నికలకంటే ఈ ఎన్నికల్లో మధ్య తరగతి జనంయొక్క విశ్వాసం జనతా పట్ల నీరసించినట్లు కనుబడుతోంది. జనతా నాయకులు ఈ హెచ్చరికను గమనించాలి.

—క్రొవ్విడి లింగరాజు

వార్తాకదంబం

శనివారపు పేటలో వయోజన విద్యాకేంద్రం

ఏలూరు, డిసెంబరు 6 : సెంబరు తెన్సా స్ట్రీం కరాకల జాతీయ సేవా కార్యక్రమం విభాగంవారు శనివారపుపేటలో విద్యాబుద్ధిగల వయోజన విద్యా కేంద్రపు తాలూకా పౌర సంబంధాల అధికారి శ్రీ వెలుకోటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ వెలుకోటేశ్వరరావు ఈ సందర్భంలో మాట్లాడుతూ వయోజన నిత్య నిత్య చదువులోనే కాక, ఆర్థిక పరిస్థితి పెరుగుదలకూడా తోడపడుతుందని అన్నారు. స్వయ పాలనరంగంలో మారిన విధానాల ఫలితాలు స్వయపాలనాధికారులు, వ్యవసాయ కూలీల విద్య నేర్చుకొనవలసిన అవసరతను ఆయన వాక్కు చెప్పారు. ప్రజాస్వామిక దేశంలో నిర్వాహకులుకైన వోటరు యొక్క పాత్రను ఆయన వివరించారు.

సిస్టర్ గ్రేజియాన అధ్యక్షత వహించారు. కుమారి లీలావతి శ్రీమతి సరస్వతి ప్రసంగించారు.

సిస్టర్ కాథరిన్ వయోజన విద్యార్థులకు పలకలు, పుస్తకాలు పంచిపెట్టారు.

అంతకుముందు ఉపాధ్యాయుడు శ్రీ డి. రాజా సదస్యులకు స్వాగతం పలికారు.

శ్రీమతి సరస్వతి వందన సమర్పణ చేశారు.

కోళ్ళ పరిశ్రమ : డా. సి. వి. రెడ్డి సలహా

చిత్తూరు, డిసెంబరు 6 : కోళ్ల పరిశ్రమలో ఎక్కువ లాభాలను పొందడానికి శాస్త్రీయ అవగాహన అవసరతను గూర్చి పశువైద్య నిపుణుడు డాక్టర్ సి. వి. రెడ్డి వివరించారు. కోళ్ల పరిశ్రమ ఏరాటుకు సంబంధించి చిత్తూరు పశు సంవర్ధక శాఖతోబాటు వ్యవసాయ విశ్వవిద్యాలయంవలవల విభాగం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలలో సగటున సాలీనా గుడ్ల వినియోగం 250 ఉండగా మన దేశంలో 50 మాత్రమే ఉందని ఆయన అన్నారు.

పిల్లలలో పౌష్టికాహార లోపాన్ని తొలగించడానికి, వయోజనుల కనీసమైన మాంసకృత్తులను సరిజేయడానికి గుడ్లను తినికోనేటట్లు ప్రజలను జాగ్రత్తపరచాలని ఆయన చెప్పారు.

క్షామ ప్రాంత కార్యక్రమం ప్రాజెక్టు నిర్వాహకుడు డాక్టర్ అంజనేయులు సమావేశానికి అధ్యక్షతవహించారు.

కోళ్ల పరిశమరంగంలో ఆంధ్రప్రదేశ్‌లోనే చిత్తూరుజిల్లా ప్రముఖస్థాన స్థాయికి మిస్తున్నదని, గుడ్ల అమ్మకం పుంజుకోడిగా సాగే కాలంలో వాటిని నిల్వ చేయడానికి శీతల కేంద్రం అవసరమనీ ఆయన అన్నారు.

కోడి గుడ్డుకు గిరాకీ ఉండేందుకు ఒక 'పాడి' కర్మాగారం ఆవశ్యకతను కూడా ఆయన పేర్కొన్నారు.

కోళ్ల పరిశమ నిపుణుడు డాక్టర్ రంగారావు, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రభాకర్ ప్రసంగించారు. సమావేశం విజయవంతమయ్యేందుకు డాక్టర్ కలికుల్ల తదితరులు ముఖ్య పాత్ర వహించారు.

శ్రీ రఘునాథరెడ్డి వందనసమర్పణ చేశారు.

మచ్చిలేశం గ్రామంలో పాఠశాల భవన ప్రారంభోత్సవము

శ్రీకాకుళం, డిసెంబరు 6 : సుమారు 16 సంవత్సరములు క్రితం ప్రారంభింపబడి అసంపూర్తిగా పడిపోయేటుబడిన సని తిలోగల 13 స్కూలు భవనములలో ఒకటగు మచ్చిలేశం [కంగుట్టుణం మధురా] ప్రాథమిక పాఠశాల భవనము శ్రీ బి. దానం బి. ఎ. యస్. శ్రీకాకుళం జిల్లా కలెక్టరు ప్రారంభోత్సవము చేశారు. రూ. 16360 లు విలువగల యీ భవనములో మత్స్య పరిశ్రామికులైన గ్రామ ప్రజలు రు 4895లు విరాళముగా ఇచ్చారు. ఈ సభకు జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ కె. బి. శాస్త్రి అధ్యక్షత వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీ మైలపల్లి పల్లిరాజులు కలెక్టరు గ్రామముకు రక్షిత నీటి సరఫరా పథక ఆవశ్యకత గూర్చి డిస్పెన్సరీలో డాక్టరును వేయుట గూర్చి కలెక్టరుకు విన్నవించారు. కలెక్టరు మత్స్య పరిశ్రామికుల ఉత్పాదనము గూర్చి, భూమి నిర్మాణములో, సమితి బి. డి. ఒ. ఇంజనీరును సిబ్బంది కృషిగూర్చి కొనియాడి గ్రామస్థుల సహకారమైన కోర్కెలు తీర్చుటలో భరోసేయుంటామని హామీ యిచ్చారు. జిల్లా పరిషత్ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ యస్. వి. భాస్కరరావు, ఎకౌంట్సు ఆఫీసు శ్రీ యస్. యస్. ప్రభాకరావు ప్రభృతులు హాజరైరి. బి.డి.ఒ. శ్రీ ప్రగడ సత్యారావు వందన సమర్పణ చేశారు.

సాలూరులో 500 పైగా కాంగ్రెసు కార్యకర్తలు కాంగ్రెసు [ఐ] లో చేరిక

సాలూరు, డిసంబరు 6 : శ్రీ ఎ.సత్యం పాయుడు (మాజీ సమితి అధ్యక్షులు) అధ్యక్షతన యిక్కడ సాలూరు తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది.

మాజీ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి పాయుడు ప్రసంగించారు. 50 మంది సర్పంచ్‌లు, సహకార బ్యాంకు అధ్యక్షుడు, 7గురు సహకార బ్యాంకు డైరెక్టర్లు, మార్కెట్‌యార్డు అధ్యక్షుడు, 8 మంది మార్కెట్‌యార్డు డైరెక్టర్లు, 13 మంది మునిసిపల్ వార్డు కౌన్సిలర్లు సుమారు 500 మంది కార్యకర్తలు ఇందిరా కాంగ్రెసులో చేరారు. (స్వ. వి.)

ఒంగోలు సమితి సమావేశం

ఒంగోలు, డిసెంబరు 6 : ఒంగోలు పంచాయితీ సమితి సమావేశం స్థానిక సం. ఎస్. పి. ప్రముఖ ఎస్. జీవరత్నం గారి అధ్యక్షతన జరిగింది. బి. డి. ఒ. బి. కోటేశ్వరరావు నివేదికలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

మిగులు భూమి పంపిణీ చేయబడిన వారికి 40 జతల టుబ్బలను సర్దుబాటు చేసినట్లు తెలిపారు. రైతులకు లభికగిరుడి బిల్లు 1332 జీరో వడ్డీతో కూడా అందజేసినట్లు చెప్పారు. ముక్తిమాతలపాడు, కొప్పాలు, టి.నాగులుడిపాలెం,పర్వతెడ్డిపాలెం, టంగుటూరు, అనంతవరం గ్రామాలలో హరిజనులకు 300 ఇళ్లు కట్టబడినట్లు ఆయన తెలియజేశారు.

ఈ సమితిలో కొత్తగా 7 పంచాయతీలను —మూరారెడ్డిపాలెం, దేవరయపల్లి, గుండాయపాలెం, పాతపాడు, చింతాయపాలెం, పొదిలిబజారిపాలెం, దివిరంపేడు పాత జన పంచాయతీలను—ఏర్పాటు చేసినట్లు బి. డి. ఒ. వెల్లడించారు. [స్వ.వి.]

పెదకాకానలో తుపాను సహాయక కార్యక్రమం

గుంటూరు, డిసెంబరు 6. గుంటూరు జిల్లా పెదకాకాని గ్రామంలో తుపాను సూచక చర్యల పథకం క్రింద 18 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ఉర్దూ ప్రాథమిక పాఠశాల భవనానికి సూచరిం చెండింగ్ ఇంజనీరు [సైక్లోన్ విభాగం] శ్రీ జి. సీతారామస్వామి ప్రారంభోత్సవం జరిపారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ పి. వి. కోటుంబరావు ప్రసంగిస్తూ తుపాను సూచక చర్యల క్రింద గుంటూరు జిల్లాలో 150 ప్రాథమిక పాఠశాల భవనాలు, 40 హైస్కూళ్లు భవనాలు గ్రాంటులు యిచ్చినట్లు తెలిపారు. సర్పంచ్ శ్రీ ఆలపాటి రామస్వామి, శ్రీ పిల్లిద్యుత్కాస్త్రి మొదలైనవారు ప్రసంగించారు. (స్వ.వి.)

* * *

గుంటూరు డిసెంబరు 6 : గుంటూరు వీరం సొసైటీ, పట్టణంలో నవంబర్ 26 వ తేదీనుంచి నిర్వహించిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవం డిసెంబర్ రెండవ తేదీన సమాప్తమైంది. ఫ్రెంచు, రుమేనియా, జపాన్, ఇటలీ, ఇంగ్లండు దేశాలకు చెందిన పదు చిత్రాలు ప్రదర్శించబడ్డాయి. ఆయా దేశాల తమస్థితిగతులతో పాటు చలన చిత్ర పాంకేతిక విధానంలో—ముఖ్యంగా దర్శకత్వం, ఛాయాగ్రహణం, కళాకౌశలాలో ప్రగతికి తాదారోత్సవం దర్శనం వంటిదని సొసైటీ అధ్యక్షుడు శ్రీ శేషరాజా వరసింహారావు వివరించిన సభలో అన్నారు. కార్యదర్శి శ్రీ పి. శ్రీనివాసమూర్తి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

చిత్రకథలు

7-12-1978 గురువారం

శ్రీ సం 1900 మార్గశిరమాసం 16

* మేషం: సామాజిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

* వృషభం: ఉద్యోగంలో గౌరవం పెరుగుతుంది. బంధువులకు సహాయం చేస్తారు.

మిథునం: రావలసిన డబ్బు అందుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

* కర్కాటకం: మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఉద్యోగంలో కార్య భారం పెరుగుతుంది.

* సింహం: ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

* కన్య: వృత్తిలో సాటివారిలో పోటి పెరుగుతుంది. మీ ఆలోచనా తారుమారు కాగలదు.

* తుల: మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. సామాజిక వ్యవహారాలు లాభిస్తాయి.

* వృశ్చికం: ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి.

* ధనుస్సు : రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

* మకరం: విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

* కుంభం: వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. అలంకార వస్తువులు కొంటారు.

* మీనం : లాభం రావలసినవ్యవహారాల్లో జాప్యం రావచ్చును. అధిక వ్యయం జరుగుతుంది.

— మహేష్

అధికార రహస్యాల చట్టం సవరించే తలంపు లేదు

—శ్రీ అద్వాని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు6: వార్తలుమరింత స్వేచ్ఛగా ప్రచురించేందుకుగాను అధికార రహస్యాల చట్టాన్ని సవరించే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం ముందు లేదని, అయితే ఈ విషయంలో ప్రెస్ కమిషన్ ఏవైనా సిఫార్సులు తెస్తే ప్రభుత్వం పరిశీలించడం జరుగుతుందని కేంద్ర సమాచార శాఖా మంత్రి శ్రీ అద్వాని నిన్న తెలియజేశారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్స్ సంస్థలో పత్రికా స్వేచ్ఛ అనే విషయంపై ఆయన ప్రసంగించి పత్రికలకు సమాచారాలిచ్చారు. రేడియో, దూరదర్శన్ వ్యవస్థలకు స్వాయత్త ప్రతిపత్తి కల్పించి పరిపాలన ప్రభుత్వం కృషి చిత్రయిస్తూ ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. స్వేచ్ఛా సంచలనాలతో కూడిన సమాచార వ్యాపారం కు సంబంధించిన ప్రకటనను యిన్నట్లు ఆమోదించినందుకు శ్రీ అద్వానిసంస్థపై దెబ్బలెడించారు.పత్రికలపై ప్రభుత్వాధిపత్యానికి భారత దేశం వ్యతిరేకమని స్పష్టం చేస్తూ శ్రీ అద్వాని యిచ్చిన ప్రకటనలో భావ ప్రకటనా స్వేచ్ఛ, రాష్ట్రం మధ్య అవగాహన పెంపొందించే విధంగా సమాచారాన్ని అందజేయడం అనే విషయాల మధ్య సమన్వయం సాధించ వలసిందని అన్నారు.

పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన నిబంధనలు యిన్నట్లు ఆమోదించినందుకు శ్రీ అద్వానిసంస్థపై దెబ్బలెడించారు.పత్రికలపై ప్రభుత్వాధిపత్యానికి భారత దేశం వ్యతిరేకమని స్పష్టం చేస్తూ శ్రీ అద్వాని యిచ్చిన ప్రకటనలో భావ ప్రకటనా స్వేచ్ఛ, రాష్ట్రం మధ్య అవగాహన పెంపొందించే విధంగా సమాచారాన్ని అందజేయడం అనే విషయాల మధ్య సమన్వయం సాధించ వలసిందని అన్నారు.

పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన నిబంధనలు యిన్నట్లు ఆమోదించినందుకు శ్రీ అద్వాని నిన్న తెలియజేశారు.

లేఖలు

అడవారికి ఇబ్బంది

అయ్యా! మద్రాసు—కలకత్తా జాతీయ రహదారిలోనున్న ముఖ్య కేంద్రములలో కావలి పట్టణము ఒకటి. యీ మార్గములో పోవు యే వాహనమైనా యీ పట్టణం గుండా పోయి దీని ఖ్యాతి చాలా బాగా పేరు పొందినది. అట్టువంటి కావలిలో ప్రముఖ వ్యాపార కేంద్రము,వారికి ఒక సంఘభవనం, సినిమాహాళ్లు, యింకా విద్యాకేంద్రములు, తాలూకా ఆఫీసులు వగైరా ఎన్నోకలవు. వాటిని అనుసరించి జన సంఖ్య పెరిగి పోయినది.

అటువంటి కావలిలో ఉన్న సినిమా హాళ్ళలో శ్రీ వెంకటేశ్వరథియేటర్ ఒకటి. ఆ థియేటర్ టవున్ మధ్య కేంద్రములో ఉన్నది. ఆ హాలు సమీపములో వర్తక సంఘం వారి సంఘ కార్యాలయము ఉన్నది. సమీపములో ట్యుటోరియల్ కాలేజి ఒకటి ఉన్నది. ఆ సినిమా హాలుకు సమీపముగా పరియు ఎదురుగా అదీ అడవాళ్ల గేటుకు ఎదురుగా (ప్రసాదు) ప్రభుత్వ సారాయి దుకాణం ఉన్నది. ఆ దుకాణములో వెళ్లి మద్యపాన ప్రియులు హాయిగా త్రాగి ఆ ప్రాంగణములో సినిమాకువచ్చు స్త్రీలను ఎన్నో విధములుగా అవస్థ పెట్టుచూ, దుర్భాషలాడుచు వారిపై అత్యాచారములు జరుపుచుంటారు. మరియు ఆ విధిన వెళ్ల వర్తక సంఘ ప్రతినిధులు వారివద్ద వగదు మగైరాలపై యీ మద్యపానప్రియులు తారసిల్లుతుంటారు. దీనివలన ఆ వీధిన వెళ్ల స్త్రీలకు, పిల్లలకు, విద్యార్థులకు వ్యాపార ప్రతినిధులకు ఎంతో యిబ్బందికరముగా ఉన్నది.

ఈ విషయమై స్థానిక పోలీసు వారికి చెప్పుకొనినూ ప్రయోజనము కనిపించ లేదు. మాయందు దయయుంచి యీ విషయము ప్రజలకు, ప్రభుత్వమునకు తెలియ చేసి యీ అసౌకర్యమును తొలగించి స్త్రీలకు, పిల్లలకు మేలుచేసి ఆ దుకాణమును పరాకోటికి మార్చవలసినదిగా కోరుచున్నాము.

కె. శైలజ, ఆర్. మంజు, ట్రంక్‌రోడ్, కావలి.

సిద్ధ వైద్యుల రిజిస్ట్రేషన్లు

అయ్యా! ఆంధ్రప్రదేశ్, కర్ణాటక,కేరళ, పాండిచ్చేరి రాష్ట్రములలో వైద్యంచేస్తున్న అనుభవ "సిద్ధ" (ఆయుర్వేదపు)వైద్యులు 30—9—1976 నాటికి 25 సం.లు వయస్సు, 5 సం.ల అనుభవం కలిగి యున్నట్లుగా ధృవపరచగలిగినచో కేంద్ర ప్రభుత్వ ఇండియన్ మెడిసిన్ సెంట్రల్ కౌన్సిల్ అక్టు యొక్క సెక్షను 17(3) (సి) ప్రకారం పై రాష్ట్రముల దేశీయ వైద్యబోర్డులలోఅనుభవ"సిద్ధ"వైద్యులుగా రిజిస్ట్రేషన్‌లజరుపబడినవైరాష్ట్ర ప్రభుత్వములకు ఢిల్లీలోని సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్‌వారు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వారినిర్ణయం ప్రకారం ఇదివరకే ఆదేశముల నిచ్చియున్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రముల దేశీయ వైద్యశాఖలు "సిద్ధ" వైద్యుల రిజిస్ట్

దేవాదాయశాఖ మంత్రి హెచ్చరిక

పాశ్చాత్య వ్యామోహంవల్ల ధార్మిక మూల్యాలకు ముప్పు

తిరుపతి, డిశంబరు 6 : వేద ప్రబోధములైన హిందూ ధార్మిక మూల్యాలను భగ్నం చేస్తూ పాశ్చాత్య దొరణుల ఎడ ప్రజలు మోజు పెంచుకొనడాన్ని దేవాదాయ శాఖ మంత్రి శ్రీ వి. వెంకటనారాయణ విమర్శించారు.

మొన్న ఆదివారం శ్రీ అష్టమాచార్య మందిరంలో స్వాధ్యాయ ప్రవచన (వేద పఠన)కు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ వెంకట నారాయణ— వేల సంవత్సరాలుగా మన వేదాలు, శాస్త్రాలు ఎన్నెన్నో తాకిళ్లను తట్టుకుని నిలవడమే అతి మహత్తరమైనవి, ఎక్కువ లేవి అనేందుకు తార్కాణం అన్నారు.

వేదాధ్యయనం ఏదో ఒక వర్గానికి లేదా కులానికి పరిమితం కారాదు. ఈ అధ్యయాన్ని అవధించిన ఇనుప తెరలను తొలగించి వేయాలి. అన్నారాయన.

స్వదేశంలో వేదాలు శాస్త్రాలు నిర్లక్ష్యం చేయబడుతుండగా విదేశాలలో— ముఖ్యంగా పాశ్చాత్యదేశాలలో వాని అధ్యయనం పెరుగడమే గాక, వేద శాస్త్ర అంశాలపై పరిశోధనలు సైతం జరుగుతున్న స్థితి ఎడ మంత్రి హర్షాతిర్యాలను వెల్లడించారు.

ఆధునిక విద్యాభివృద్ధికి కోట్ల రూపాయలు వెచ్చించడం వల్ల— విద్యాలయాల్లో అశాంతి వెంకొని ఉన్న తరుణాన్ని తప్ప మరేమి విస్మృతి ప్రయోజనాలివ్వడం లేదు కనుక, అవాంఛనీయ దోరణులను వెంటనే అరికట్ట సంప్రదాయిక పాండిత్యాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసికొనాలి, అయితే ఆధునిక విద్యలను మాత్రం ఉపేక్ష చేయరాదని ఆయన అన్నారు.

మన సాంస్కృతిక వారసత్వానికి గిలయమైన వేదవాఙ్మయాన్ని రక్షించుకొనడం కూడా మన సంస్కృతి పరిరక్షణకు అవశ్యక మన్నారాయన.

ఈ నందర్భంగా ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించిన 10 శాతం తిరుపతి దేవస్థానం నిధులు హిందూత్వాభివృద్ధికి వ్యయం చేయాలని తీసుకున్న విజ్ఞతా పూర్వక నిర్ణయాన్ని అయన గుర్తు చేశారు. ఈ పరి శాసంలో గణనీయమైన భాగం వేదోద్ధరణ, శాస్త్ర అధ్యయన పునరుజ్జీవనానికి వినియోగించబడ్డారాయన.

వేదాలను సంస్కృతాన్ని మృత విషయాలుగా త్రోసివేయడం మన సంస్కృతి వంశపరంపరాయాలను పరిరక్షించుకొనడమేనని అయన హెచ్చరించారు.

ఉత్తరానికి అధ్యక్షతవహిస్తూ డా. వి. రామన్— వేదాధ్యయనానికి నిధులు కేటాయించడమే గాక ఈ విషయంలో మహత్తర బాధ్యత ఉన్నదని సమాజం గుర్తించడం కూడా అవసరం అన్నారు. శ్రీ రామన్ రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఎడ ఆనందం వ్యక్తం చేశారు.

తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ పి.వి.ఆర్ కె ప్రసాద్ సభా లక్ష్యాలను గురించి వివరించి ఈ సభ యిచ్చే సలహాలను దేవస్థానం ఆదరిస్తుందని, వేదోద్ధరణం చేయడమే గాక, వేదాధ్యయనమున కంతకు మైన కుటుంబాలను ఆదుకొనడానికి కూడా దేవస్థానం బద్ధమై ఉందని చెప్పారు. ఈ సందర్భంగా అయన దేవస్థానం చేపట్టిన కుమార అధ్యయన పథకం, తదితరాలను ఉదహరించారు.

సభ హిందూ ధర్మ ప్రతిష్ఠానం ఆధ్వర్యంలో జరిగింది. ప్రతిష్ఠాన కార్యదర్శి శ్రీ అర్క సోమయాజి స్వాగత ప్రసంగం చేస్తూ— ఆధునిక విద్యతో గాక సంస్కృతి విద్యా బోధనకు కూడా తగినంతగా నిధులు కేటాయించాలని కోరారు.

ఐదు రోజులుగా జరుగుతున్న ఈ సభలో ఆంధ్ర దేశానికి — ముఖ్యంగా కోస్తీమకు చెందిన— పలువురు పండితులు పాల్గొంటున్నారు.

తిరుపతి యోగ విద్యాసంస్థ కార్యదర్శి డా. జి. ఎస్. మెల్కోటే ప్రసంగిస్తూ— ఇతర విజ్ఞాన శాస్త్రాలను అధ్యయనం చేసిన పిద్దతిలోనే వేదాలు, శాస్త్రాలను అధ్యయనం చేయాలని, అంటూ వేదమంత్రోచ్చారణ ప్రభావాలు మానవుని దైహికంగా ఎలా ప్రభావితం చేస్తాయనే విషయంలో విదేశాలలో జరుగుతున్న పలు పరిశోధనలను ఉదహరించారు. (స్వ.వి.)

ట్రినిడాడ్ హైకమీషనర్ పర్యటన

బందరు, డిసెంబరు 6 : ట్రినిడాడ్ టొబాగోల హైకమీషనర్ శ్రీ జె.ఆర్.ఎ. డ్యూమస్ కృష్ణాజిల్లాలో పర్యటించారు. కానూరు చెరకులోటలను, పామర్రులో కంది తోటలను, 4—14 ఎకరాల దాళ్వాసంటచేలను అయన చూసారు. ముదినేపల్లిలోని వాటరీ మేనేజిమెంట్ పథకాలను కూడాఅయన సందర్శించారు.

మండవల్లిలోని కమ్యూనిటీ నర్సరీలను చూసి అక్కడ నుంచి పశ్చిమ గోదావరి జిల్లా తణుకుకు వెళ్లారు. వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి. వి. దక్షిణామూర్తి, గుడివాడ ఆర్.డి.వో. శ్రీ ఎం. బాబూరావు ప్రభృతులు అయన వెంట పర్యటనలో పాల్గొన్నారు. [స్వ. వి]

సంస్కృత శబ్దకోశం గ్రంథావిష్కరణ

బందరు, డిసెంబరు 6 : పూడూరులోని పాలిటెక్నిక్ సంస్కృత విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ పెద్దపూడి సీతారామయ్య, సంస్కృతం సులభ పద్ధతిలో అందరు నేర్చుకొనేందుకు వీలుగా ఎన్నో ఏండ్లు కృషిచేసి రూపొందించిన గ్రంథాలలో తెలుగు లిపిలో సంస్కృతం—'శబ్ద కోశము' అనే గ్రంథాన్ని డాక్టరు గణపతి ఆవిష్కరించారు. మాజీ ఉపాధ్యాయులు శ్రీ ఎం. కృష్ణ అధ్యక్షత వహించారు.

శ్రీ సీతారామయ్య పారితోషిక, వెనుకగా పడినవారిలో సంస్కృత భాష నుంచరంగా అలవడేందుకు చేస్తున్న కృషి, నిర్వహించుతున్న గురుకుల విద్యాలయంను శ్రీయుతులు బి. అరుణాచలదాసు, టి. వి. రాయుడు ప్రసంగించారు. ఆరు అధ్యాయలలో ఇదొక పుస్తకం సంస్కృత భాషకు పునాది అని చెప్పవచ్చు. ఆరుమాసాలలో శబ్దకోశ నేర్చుకొనవచ్చు.

బిహార్ మాజీ గవర్నరు డాక్టరు అనంత శయనం అయ్యంగారు, గత ఏడాది ఈ పుస్తకానికి నీటిక వ్రాశారు. ఇతర అయిదు పుస్తకాల ఆవిష్కరించేందుకు విద్యాశాఖ మంత్రి యిచ్చారని, త్వరలో వీటిని కూడా ఆవిష్కరించటం జరుగుతుందని ప్రిన్సిపాల్ శ్రీ పెద్దపూడి సీతారామయ్య వివరించారు.

అభ్యుదయ రచయితల సమైక్యత : అరసం అభిలాష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 6 : సాహిత్య, సాంస్కృతిక రంగంలోని అభ్యుదయ, ప్రజాస్వామ్య రచయితలంతా వ్యవస్థాసంబంధమైన, అల్పసంఖ్యాక విభేదాలను పరిహరించి, సమన్వయిస్తూ, ప్రతిపక్షాల నెదిరించడానికి ఏకం కావాలని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘ కార్యవర్గం ఆదివారం హిమాయత్‌నగర్‌లో సమావేశమై గాఢంగా అభిప్రాయపడింది.

కూకట్‌పల్లి శ్రీ పురిపండా అప్పల స్వామి అధ్యక్షతన కార్యవర్గం సమావేశమై రాష్ట్ర స్థాయి వార్షిక సభ్యుల సమావేశం కాకినాడలో డిశంబరు 24, 25 తేదీలలో జరపాలని నిర్ణయించారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి, పుదుచ్చేరి నుంచి కూడా 300 పైగా ప్రతినిధులు, ఆహ్వానితులు, పరిశీలకులు పాల్గొనవలసి వుంటారు. అభ్యుదయ రచయితల సమాఖ్య ప్రథమ కార్యదర్శి శ్రీ భిక్షమయ్యనాయి సమావేశ ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తారు. రెండు రోజుల పథలో, సాహిత్యంలోని వివిధ ప్రక్రియల ప్రగతి పరిశీలనకు అయిదు సదస్సులు నిర్వహిస్తారు. రచయితలంతా వాటిల్లో పాల్గొంటారు. ప్రస్తుత తెలుగు సాహిత్య పోకడలు, అభ్యుదయ భావాలు గలవారు ఏకం కావలసిన ఆవశ్యకత, సాహిత్య విమర్శ, నవల, కథానిక, గేయసంపుటి, గద్య, పద్య రచనలు, నాటకం, వి నోదం మున్నగు విషయాల గూర్చి సదస్సులో చర్చిస్తారు.

తెలుగు అభ్యుదయ రచయితలలో అగ్రేసరులను సన్మానిస్తారు. శ్రీయుతులు దేవులపల్లి కృష్ణశాస్త్రి, పురిపండా అప్పలస్వామి, రోణంకి అప్పలస్వామి, పాలగుటి నారాయణులు, ఉప్పల లక్ష్మణరావులను తొలి రోజున సన్మానిస్తారు.

రెండవ రోజున బహిరంగసభ ఏర్పాటు చేస్తారు. రచయితల చాయాచిత్ర ప్రదర్శన పురోక అకర్షణ. ఇప్పటికే రెండు వేల రచయితల చిత్రాలు ఉన్నవి.

50 ఏండ్లుగా అభ్యుదయ రచయితల సాహిత్య ప్రగతికి సంబంధించిన చిత్రాలు కూడా కొన్ని ప్రదర్శిస్తారు.

సామ్యవాద, ప్రజాస్వామ్య భావాలు గల రచయితలు సభలో పాల్గొనాలని కార్యవర్గం విజ్ఞప్తిస్తున్నది.

నవంబరు 14న కాకినాడలో ఇందుకు శ్రీ కె. వి. కొండలరావు అధ్యక్షులుగా, డాక్టరు చిరంజీవని కుమారి ప్రధాన కార్యదర్శిగా, శ్రీ అవందసోమసుందర్, డాక్టర్ రుద్రయ్యచౌదరి, డాక్టర్ అలూరి విజయలక్ష్మి, కప్పగంతుల మల్లికార్జునరావులు ఉపాధ్యక్షులుగా, శ్రీ పడాల, డాక్టర్ స్టాలిన్, శ్రీ ఎ. వీరాస్వామి కార్యదర్శులుగా, ఎనిమిందరు సభ్యులు సభ్యులుగా సమాఖ్య సంఘం నిర్వహిస్తుంది.

—:o:—

వాకాడువిద్యార్థులపై పోలీసుల చర్య: ఇద్దరు శాసన సభ్యుల ఖండన

[స్వకీయ విలేఖరి]

తిరుపతి, డిసెంబరు 6 : వాకాడు, నెల్లూరు, కావలి విద్యార్థులపై పోలీసుల చర్యను ఖండిస్తూ వెంకటగిరి శాసన సభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులరెడ్డి శ్రీ కాళహస్తి శాసన సభ్యుడు శ్రీ వి. సుబ్రహ్మణ్యం నాయుడు ఒక సంయుక్త ప్రకటన చేశారు. పోలీసులు వాకాడు స్టేట్ బ్యాంకి కార్యాలయంలోను నెల్లూరు జిల్లా కోర్టు భవనాలలోను ప్రవేశించి లాఠీలతోను, తుపాకీలతోను విద్యార్థులను, ఇతరులను విచక్షణా రహితంగా కొట్టారన్న వార్త విని తాము ప్రాన్పడి పోయామని, పోలీసుల చర్యపై న్యాయదర్యాప్తు జరిపించాలని, విద్యార్థులపై కేసులను ఉపసంహరించి, పోలీసుల కస్టడీలో వున్న విద్యార్థులను విడుదల చేయాలని వారు కోరారు.

వాకాడు సంఘటనలపై న్యాయ విచారణా సంఘం విద్యార్థి నాయకుని వినతి

విజయవాడ, డిసెంబరు 6 : వాకాడు, నెల్లూరు సంఘటనలపై న్యాయ విచారణ సంఘాన్ని నియమించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శ్రీ చలసాని నరేంద్ర ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పోలీసుల పాశవిక చర్యలను అయన నిశితంగా ఖండించారు. వాకాడు విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, రెవిన్యూ మంత్రి పదవిలో కొనసాగినట్లయితే విజయవాడలు తెలుసుకోవడం ముఖ్యమంత్రికి కష్టం గనుక, వెంటనే మంత్రిని సస్పెండ్ చేయాలని, అరెస్టుచేయబడిన విద్యార్థులనందరినీ విడుదల చేయాలని, విద్యా సంస్థలను మూసి వేయడం సమస్యకు పరిష్కారం కానందున వెంటనే వాటిని తెరిచి ప్రారంభించాలని అయన కోరారు.

రంగంపేట సమితి గ్రామాల్లో రు.93లక్షలతోసమగ్రాభివృద్ధి

పెద్దాపురం, డిశంబరు 9 : రంగంపేట సమితిలో రు. 93 లక్షల వ్యయంతో, 49 గ్రామాల్లో రహదార్లు, భవనాలు, పేద్యపు పథకాలు, మంచినీటి సరఫరా, ముప్పుగు పథకాలు రూపొందింపబడినవని, ప్రస్తుతం పనికి ప్రతిఫలంగా ఆహారం పథకం క్రింద 31 గ్రామాల్లో రు. 295 వేల విలువైన పనులు నిర్వహింపబడుతున్నాయని సర్పంచ్‌ల సమావేశంలో బి. డి. ఒ. శ్రీ ఎస్. రామచంద్రరావు వెల్లడించారు. జగ్గంపేట శాసనసభ్యుడు శ్రీ పంతం పద్మనాభం అధ్యక్షత వహించారు.

నరేంద్రపట్టణం, సుభద్రంపేట, కాపవరం, ఇల్లపల్లి ముప్పుగు 20 గ్రామాలకు బస్సు సౌకర్యం కాకినాడ, రాజమండ్రి, పెద్దాపురం పట్టణాల నుంచి ప్రారంభించాలని ప్రస్తుతం ఉన్న సర్వీసులలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్పు చేయాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఆర్. టి. సి. కి విజ్ఞప్తి చేశారు.

లక్ష ముప్పయివేల జనాభా కలిగిన సమితిలో ఒక్క రంగంపేటలో మాత్రమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నదని, ఏజన్సీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న గ్రామాలకు మరొక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం అవసరమని, ప్రభుత్వం నిర్ణయించిన రు. 3 లక్షల ప్రజా విరాళం విషయం నడలించాలని శ్రీ కందుల నరసింహారావు సూచించారు.

సమీకృత గ్రామాభివృద్ధి పథకం క్రింద రు. 5 లక్షల మేరకు సమకూర్చబడిన సబ్సిడీని వినియోగించుకొనేందుకు సర్పంచ్‌ల ముందుకు రావాలని, రంగంపేటలో ఆంధ్ర బ్యాంకు వ్యవసాయాభివృద్ధి శాఖను ఏర్పాటుచేసేందుకు కలెక్టరు కృషి చేస్తున్నారని బి. డి. ఒ. చెప్పారు.

త్రాగునీటి కొరత అప్పుడే కొన్ని ప్రాంతాలలో ఏర్పడిందని పలువురు భయాందోళనలు వ్యక్తం చేశారు. 30 గ్రామాల్లో రిగ్గుల ద్వారా, బోరింగ్‌ల ద్వారా మంచి నీటి వసతి కల్పించాలని సర్పంచ్‌లు కోరారు.

కొత్తగూడెంలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

[స్వకీయ విలేఖరి]

కొత్తగూడెం, డిసెంబరు 6 : హైదరాబాదునుంచి పాసింజరు రైలులబండిలో నిన్న ఉదయం ఇక్కడకు వచ్చిన ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి ప్రజలు సవరంగా స్వాగతం చెప్పారు. దాదాపు అయిదువేల మంది హాజరయ్యారు. వీరిలో చాలామంది బలహీనవర్గాలకు చెందినవారు ఉన్నారు. వివిధ సంస్థలవారు ముఖ్యమంత్రికి పూలమాలలు వేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. జెనర్జీ, జాయింటు కలెక్టరు శ్రీ డి. మురళీకృష్ణ, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. సోమిరెడ్డి, సబ్ కలెక్టర్ శ్రీ రాజేంద్రపాల్ సింగ్, సింగరేణి గనుల మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బి. ఎన్. రామన్ తదితర అధికారులు రైల్వేస్టేషనువద్ద ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

తెలంగాణా ప్రణాళికా అభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ కె. అనంతరెడ్డి, గనులమంత్రి శ్రీ ఎన్. వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. సోమల్ నాయక్, శాసన సభ్యుడు శ్రీ చేకూరి కాశయ్య [ఐ] శ్రీపూర్ణం రామచంద్రయ్య [కాం] శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు [కాం] శ్రీ బి. శీతారాములు [ఖం కాం] శ్రీ బండారు ప్రసాదరావు [ఖం కాం] మాజీ మంత్రి శ్రీ కీలం సిద్దారెడ్డి, శ్రీ జలగం కొండలరావు ఎం. పి., శ్రీమతి రాధాబాయ్ ఆనందరావు ఎం. పి. కూడా ముఖ్యమంత్రికి పూలమాలలు వేశారు.

డాక్టరు చెన్నారెడ్డి, అయన సతీమణి శ్రీమతి సావిత్రిదేవిలకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంవద్ద పూర్ణ కుంభంతో స్వాగతం చెప్పారు.

సబ్ కలెక్టరు కార్యాలయంవద్ద ముఖ్యమంత్రి బలహీనవర్గాలకు 23 లక్షల రూపాయలు పంచిపెట్టారు. నాగారున గ్రామీణ బ్యాంకు సేటు బ్యాంకు, సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకులు చాలవరకు వ్యవసాయావసరాలకు ఋణాలు యిచ్చాయి.

హైకోర్టు మాజీ న్యాయమూర్తి భీమ శంకరం మృతి

హైదరాబాదు, డిశంబరు 6: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ కందా భీమశంకర మొన్న మధ్యాహ్నం ఇక్కడ కాల ధర్మం చెందారు. వారి వయసు 78 సంవత్సరములు.

శ్రీ భీమశంకరం 1926 లో న్యాయవాది వృత్తిలో ప్రవేశించారు. 1954లో అప్పటి ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తిగా నియమింపబడి తరువాత ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో కూడా న్యాయమూర్తిగా కొనసాగారు. 1960లో అయన పదవీ విరమణ చేశారు.

మూడుటన్నుల ఎర్రచందనం చెక్కలు. పొడి ఎగుమతి

హైదరాబాద్, డిశంబరు 6 : మూడు టన్నుల ఎర్రచందనం చెక్కలు, పొడి విదేశాలకు మక్కువు ఎగుమతి చేయదున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాణిజ్య సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్. కె. సేట్ విలేఖరులకు తెలిపారు. ఒక ఫ్రాంకో—అమెరికన్ సంస్థకు వీటిని సంపడం జరుగుతుంది. ఈ సామగ్రి ఎగుమతి ఇదే ప్రథమం కాగలదని చెప్పారు.

ఇటీవల తమ విదేశీ పర్యటనలో ఈ సంస్థతో తమకు సంబంధం ఏర్పడినదని అయన వెల్లడించారు. ప్రతి నెల మూడు టన్నుల ఇలాగే ఎగుమతి చేయడానికి వీలు కుదుర్చుకోగల అవకాశాలున్నాయన్నారు. ప్రస్తుతం అబుధాబి నుంచి ఒక వాణిజ్య ప్రతినిధివర్గం లియ్యం, రాళ్ళి, సంద్ల రసాలు భారత్ నుంచి తెప్పించుకునే విషయమై జేరాలు కుదుర్చుకోనేందుకు వచ్చి ఉందని, తమ సంస్థ మామిడి సంద్లు, కాఫీ గింజలు సింధు శాఖ దేశాలకు ఎగుమతి చేసి ఉందని చెప్పారు. కాఫీ గింజల ఎగుమతుల విలువ రు. 8 లక్షలు ఉంటుందన్నారు. ఈ బృందం రు. 16 లక్షలకు జేరం ఇవ్వవచ్చునన్న ఆశను వ్యక్తం చేశారు. ఒపిన్, అమెరికా, ఐరోపాలు సందర్శించామని, దాని ఫలితంగా రు. 215 లక్షల విలువల జేరాలు రావచ్చని చూచించారు. తోళ్ల జాకెట్టు, ఖనిజాలు, చేతి తొడుగులు ఎగుమతి కాగల అవకాశాలున్నవన్నారు.

1977—78లో రు. 40 లక్షల విలువగల ఎర్రచందనం ఎగుమతి అయిందని, ఇటీవల చర్యల ఫలితంగా దీనికంటే 60 శాతం హెచ్చు విలువకు జేరాలు వచ్చినవని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం రు. 130 లక్షల విలువ సామగ్రి ఎగుమతి అవకాశాలు పరిశీలిస్తున్నారు. నీటా రాష్ట్రం నుంచి రు. 450 లక్షల విలువగల వెండి ఎగుమతి ఆవుతోందని వెల్లడించారు. తమ సంస్థ వ్యాపారం 1976—77లో రు. 151 లక్షల మేరకు జరిగగా, 77—78 లో రు. 328 లక్షలకు పెరిగిందని, నికర లాభం రు. 524 నేలని తెలియజేశారు. ఈ వ్యాపారం రు. 5 కోట్లకు చేరగే సూచనలు కలవన్నారు.

—:o:—

తిరుచానూరులో సాహితీ సదస్సు

తిరుచానూరు, డిసెంబర్ 6: గోనిండ రాజ కళాశాల అధ్యక్షుడు శ్రీ సముద్రాల నాగయ్య ఆధ్వర్యాన సాహితీ సదస్సు జరిగింది. శ్రీ జత్తలమురి కృష్ణయ్య స్వాగతం పలికారు. శ్రీ ఎం. పద్మావతిరెడ్డికి ఘనంగా సన్మానం జరిగింది. డా. వి. వి. అరుణాచలం, విద్వాన్ డి. నాగసిద్ధారెడ్డి, శ్రీ పై. జె. వి. ఎస్. ఆచార్యులు ప్రభృతులు ప్రసంగించారు.

సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

సర్వంచిలు శ్రీయుతులు కె. సుబ్బారావు, కె. వెంకటరమణయ్య, వి. వెంకటరత్నం, అప్పిరవుగార్లు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. (స్వ.వి.)

హిందూ ధర్మోద్ధరణ సంఘం సమావేశకర్తల విజ్ఞప్తి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, డిసెంబరు 6 : హిందూ మతాన్ని, సంస్కృతాన్ని పుష్టరించడానికి డాక్టర్ దివాకర్ల వెంకటావధాని, శ్రీ . వి. రామచారావు, శ్రీ జి. పుల్లారెడ్డి సమావేశకర్తలుగా హిందూ ధర్మోద్ధరణ సంఘం అని ఒక నెలక్రితం అశోక్ నగర్‌లో అవతరించింది. దానిని రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలోను విస్తరింపజేసి సుస్థిరం చేయడానికి డిశంబరు 10వ తేదీ సాయంత్రం అశోక్‌నగర్ సత్యనారాయణస్వామి దేవాలయంలో రామకృష్ణ మఠానికి చెందిన స్వామి రంగనాథానంద అధ్యక్షతను కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయబడుతుంది. దేవాదాయ శాఖ మంత్రి శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ ప్రధాన అతిథిగా విచ్చేస్తారు.

ప్రస్తుతం హిందూ సంఘాన్ని కలత పెడుతున్న సమస్యల గూర్చి సమావేశకర్తలు ఒక విజ్ఞప్తిలో ఈ విధంగా తెలియజేశారు.

"వేదాలు ఇంతవరకు దేవనాగర లిపిలోనే వున్నాయి. దాని అర్థం, సారాంశం తెలుగులో యిచ్చి వాటిని ప్రజలకు అందజేయాలి. మన మతం మహోత్కృష్టమైనదేయైనా సామాన్యులకు మన మత సిద్ధాంతాలను సూక్ష్మంగా గ్రహించేట్టు ప్రజలకు నచ్చజెప్పడానికి మఠాధిపతులను దేశంలో పర్యటించమని కోరవలసి వున్నది. మన్వ శాస్త్రాలు, సంప్రదాయాలు విజ్ఞానయుతంగాను, హేతుయుక్తంగాను వున్నవి. వాటిని గూర్చి పండితులు, సంప్రదాయజ్ఞులచేత నిదుర్చి చెప్పించి, ప్రజలలో ఉదారబుద్ధిని పెంపొందింపజేయాలి. మతేతర కార్యకలాపాలకు దేవుని డబ్బు మళ్లించడం విచక్షణారహితంగా జరుగుతోంది. ఫలానా కార్యక్రమానికి ఫలానా ధనం అని దాతలు స్పష్టంగా కోర్కెలు వెల్లడించి వున్నారు. దాతల యిష్టానుసారం జరిపించడానికి ఇలాంటి మార్పిడులు జరుగకుండా చూడాలి.

సాధారణంగా మఠ సంస్థలకు దేవాలయాల భూములే ప్రధాన ఆస్తి. వాటిని అమ్మి వేయడానికి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. దానివల్ల ఎచ్చే పంచిపెడ్డలు జాగ్రత్తగా ఆలోచించాలి. మఠ, దేవ మందిరాల రక్షణకు అనుగుణంగా వారి నిర్వహణం పుండేట్టు ప్రజాభిప్రాయాన్ని మంచి రూపొందించవలసి వుంది. తమిళనాడు మున్నగు రాష్ట్రాలలో ఇటువంటి సంస్థలు వెలసి మంచి సేవ చేస్తున్నవి. మన రాష్ట్రంలో కూడా ఈ సంస్థ శాఖోపశాఖలుగా వర్ధిల్లి, దేవ, మఠ ఆస్తుల సంరక్షణ బాగా జరిపించాలి.

కాకినాడలో స్టేట్ బ్యాంకి బ్రాంచి శతవార్షికోత్సవం

కాకినాడ, డిశంబరు 6 : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాకినాడ బ్రాంచి శతవార్షికోత్సవం బుధవారంనాడు సూర్యకళా మందిరంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ జోన్ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. కె. నాథన్ అధ్యక్షతన జరిగింది.

చిత్తరంజన్ స్వయం ఉపాధి పథకం క్రింద సహాయం పొందిన పారిశ్రామిక వేత్తలు ఏర్పాటుచేసిన లఘుపరిశ్రమల ప్రదర్శనకు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. నారాయణన్ ప్రారంభోత్సవం చేశారు.

ప్రాంతీయ మేనేజరు హైదరాబాద్ శ్రీ సి. వి. శాస్త్రి సదస్యులకు స్వాగతం పలికారు.

1864లో బ్యాంకు ఆఫ్ మద్రాసుగా కాకినాడ శాఖ ప్రారంభం కావడం గర్వకారణమని శ్రీ నాథన్ అన్నారు. బ్యాంకు ప్రారంభమయినప్పటి నుండి కాకినాడ ప్రజలు బ్యాంకు పట్ల తమ పూర్తి ఆదరాన్ని చూపారని ఆయన అన్నారు. బ్యాంకు శాఖలను అభివృద్ధిపరచడంలో అనేక మంచి పద్ధతులను ప్రవేశపెట్టడంలో ఈ బ్యాంకు పకు సత్సంప్రదాయముందనీ, ప్రత్యేక పరిస్థితులలో బ్యాంకు అనేక కార్యక్రమాలను చేపట్టిందని, ఇతర బ్యాంకులలో బహుశః లేనటువంటి సామర్థ్యం ఈ బ్యాంకుకు ఉందని ఆయన అన్నారు. ఉత్తేజాన్ని ప్రోత్సాహాన్ని కలుగజేసిన కలెక్టరుగా నిరంతరం మార్గదర్శకత్వం వహిస్తూ సలహాలు ఇస్తున్న పెద్దలను, ఇంకా కార్యక్రమానికి వచ్చిన మిత్రులను ఆయన శ్లాఘించారు.

బ్యాంకు ప్రదర్శించిన సంగీకను కలెక్టరు శ్రీ నారాయణన్ విడుదల చేస్తూ ఈ బ్యాంకు సత్సంప్రదాయాలను నెలకొల్పిందన్నారు. సమాజంలోని వివిధ వర్గాల ప్రజలు కోరుతున్న అప్పులు పెరుగుతున్నందున, బ్యాంకులవారు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని, ప్రజల సహకారం, సద్దతు, సహాయం ఉంటేనే బ్యాంకుల సామాజిక ప్రయోజనం సిద్ధిస్తుందని ఆయన అన్నారు. ఈ బ్యాంకుకు మంచి భవిష్యత్తు ఉందనీ, బ్యాంకుకు ప్రజల సహకారం ఉండగలదని ఆయన ఈ సందర్భంలో అన్నారు.

కాకినాడ పురప్రముఖులను బ్యాంకువారు సత్కరించారు. సత్కారం పొందినవారిలో వేదపారంగతుడు శ్రీ ఉప్పులూరి గణపతి శాస్త్రి, శ్రీ బులుసు పెద వెంకటేశ్వర్లు (సాహిత్య అకాడమీ బహుమతి గ్రహీత) ఎన్. ఆర్. ఎం. టి. (ప్రైవేట్ లిమిటెడ్) సంస్థ ప్రకటనలో ఒకరయిన డాక్టర్ వక్కా సూర్యనారాయణ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ చేర్మెన్ డాక్టర్ బుర్రా వెంకటప్పయ్య (పోజరు కాలేదు), సంఘ సేవకురాలు శ్రీమతి దుర్గాబాయిదేశ్‌ముఖ్ ఉన్నారు. (హాజరుకాలేదు.)

స్థానిక స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజరు శ్రీ టి. పి. రామన్ వారికి సన్మాన పత్రాలను, దుశ్శాలువలు బహూకరించారు. శ్రీ వెంకటప్పయ్య శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ పోయినందుకు వారు పంపిన సందేశాలను చదివారు.

శ్రీయుతులు లక్కరాజు సత్యహరాయణ, కోటమర్తి వెంకన్న, మేర్లు చినవీరన్న, ఇంకా రిటైర్ అయినటువంటి, ప్రస్తుతం పనిచేస్తున్నటువంటి బ్యాంకు సభ్యులకు శ్రీ నాథన్ బహుమతులు, మెమెంటోలు యిచ్చి సత్కరించారు.

ప్రస్తుత పడ్డీ రేటు 16 నుంచి 18 శాతం ఉందనీ, ఇది చాలా ఎక్కువనీ, ఫలితంగా సరుకులు మార్కెట్‌లోకి వచ్చేటప్పటికి వినియోగదారులు కొనడానికి వాటి ధరలు ఎక్కువగా ఉంటున్నాయనీ, అందువల్ల ఋణ పరిశ్రమలకు బ్యాంకు పడ్డీ రేట్లను తగ్గించాలని డాక్టర్ వక్కా సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

బ్యాంకు ఉద్యోగులు "అంతం కాదిది ఆరంభం" అనే నాటికను ప్రదర్శించారు. జనగణమన జాతీయ గీతంతో సమావేశం ముగిసింది.

మొదట, డాక్టర్ సూరి భగవంతం రావడంవల్ల కార్యక్రమాలకు కలెక్టరు శ్రీ ఎస్. నారాయణన్ ప్రారంభోత్సవం చేశారు. (స్వ. వి.)

వాకాడు సంఘటనలు

ప్రతిపక్ష పార్టీల వైఖరిపై జిల్లా లెజిస్లేటరుల విమర్శ

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, డిశంబరు 6 : నెల్లూరుజిల్లా ఎమ్. ఎల్. ఎ. లు, ఎమ్.ఎల్.సి. లు శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి, శ్రీ పి. వి. పోపిరెడ్డి, శ్రీ ఈశ్వర రామయ్య, శ్రీ జి. సుందరరామిరెడ్డి, శ్రీ పి. ప్రకాశరావు, శ్రీ కె. యానాది రెడ్డి, శ్రీ ఎస్. వెంకటయ్య, శ్రీ జి. రామచంద్రరెడ్డి, శ్రీ ఎమ్. రామమూర్తి వారు నెల్లూరులో జరిగిన సంఘటనల సందర్భంగా అరెస్టు అయిన విద్యార్థులపైన తదితరులపైన ఉదార వైఖరి అవలంబించాలని, వారిపై కేసులను ఉపసంహరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అరెస్టు అయిన విద్యార్థులకు పోలీసు అధికారులు నవ్వు చెప్పి విద్యార్థులను విడుదల చేయడమే గాక నిర్బంధంలో ఉన్న విద్యార్థులకు సౌకర్యాలు కలుగనేలా కోర్టులో జామీను ఇచ్చి వారిని విడుదల చేయాలని కోరుతూ

రేపే విడుదల! ఉదయం ఆటతో
విజయవాడ—సూపర్ 70 M.M (U.A.)
పూర్తి 70MM చిత్రం మీకు చూపబడును.
కొలంబియా పిక్చర్స్
"మెక్సికన్ గోల్డ్"
[ఇంగ్లీషు & తెలుగు]
గ్రిగరీపెక్, జుడీ క్షరిస్ నటి
A GIANT OF A MOVIE
COLUMBIA PICTURES PRESENTS
CARL FOREMAN'S
MACKENNA'S GOLD
MUSIC DIMITRI TIOMKIN
TECHNICOLOR SUPERVISING EDITOR TELLY DEVALLES

శ్రీమతి గాంధితో చవాన్ కుశలప్రశ్నలు

న్యూఢిల్లీ, డిసెంబరు 6: కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ వై. బి. చవాన్ ఇందిరాకాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ విచ్చ లోక్‌సభలో పలువురు సభ్యులు పేలుపుప్పులు (శ్రీ జార్జ్‌ఫెర్నాండీస్ రాజకీయ సమస్య లేవీ ఉత్పన్నంకాలేదు), ఆడుమరు సమస్యలు చెప్పారు

సంతృప్తికరంగా సిమెంటు పంపిణీ

న్యూఢిల్లీ, డిసెంబరు 6: అక్టోబరు మొదటి తేదీనుంచి కొన్ని రాష్ట్రప్రభుత్వాలు సమ్మెలు చేపట్టినా సిమెంటు పంపిణీ సంతృప్తికరంగానే ఉంది అని లోక్‌సభలో పరిశ్రమల మంత్రి శ్రీ బాల్ధి పేర్కొంటూ సమ్మెలు, బ్లాక్‌మార్కెట్ చేస్తున్నప్పుడు కూడా సిమెంటు రాలేగవి ఆరోపిస్తున్నారు లోక్‌సభలో అన్నారు.

రేపే విడుదల!
శ్రీ భాస్కర చిత్రం
ఆరాధన
ఎస్.పుండరీకాక్షయ్య
జి.వి.ప్రసాద్
ఈస్ట్‌మన్ కలర్
అన్నపూర్ణా రిలీజ్

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చదవండి

చూడు మావా!
బాబూ! నన్నలా పిలవకురా! మావా..మావా.. అని పిలిచినప్పుడల్లా- నా వంటి మీద తేళ్లు, జర్రులు కలలు పాకేస్తున్నాయ!!
చూడండి!
తమ్మారంగారెడ్డి నుండియు భారం తప్పియేషన్స్
రామరంగడు
నిర్మాత టి.రఘునాథరెడ్డి
తారకరామ

రేపే! విజయవాడ రెయిన్‌బో A/C AND రేణుకా హాల్ A/C
ఉదయం
అభిలాషకు బిచ్చకు లభగధనటించిన
అర్థచిత్రాల బాక్సాఫీసు కాసుల కాసులను
బద్దలు కొట్టిన.....
15-12-78 నుండి
రెయిన్‌బో: శ్రీదేవి, రాజేష్
ముకద్దర్ కా సికందర్
నాన్ స్టాప్ కలర్
ప్రొడ్యూసర్ రాజీ
శ్రీదేవి, రజనీకాంత్

ఉదయం ఆటతో
రేపే విడుదల!
ఛాయాపథ ఆర్ట్ పిక్చర్స్ వారి
A
ప్రేమపూజారి
మరియు
మరా అపూర్వ
నిర్మాత విజయబాపినీడు దర్శకత్వం మల్లాది రామచంద్రశాస్త్రి
లక్ష్మీ ఫిలింస్

విజయలక్ష్మి మూవీస్
రేపే విడుదల
శిక్షరాజు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: జి.వి.యస్.రాజు
మాటలు జంధ్యాల
సంగీతం సత్యం
స్వతంత్ర దర్శకత్వం: సి.యస్.పుకేశ్వరరావు
DIMPLE

కృష్ణం వందే జగద్గురుం
కృష్ణంరాజు సమర్పించు
జయకృష్ణా మూవీస్
మనవూరి పాండవులు
నిర్మాత: జయకృష్ణ
దర్శకుడు: బాపయ్య
LAKSHMI PUBS
లక్ష్మీ ఫిలింస్

పాకుడాలు, *కృష్ణా: జగదీ ఫిలిండిస్ట్రిబ్యూటర్స్, విజయవాడ—3. *గుంటూరు: భాస్కరచిత్ర, విజయవాడ—3 *పశ్చిమగోదావరి: విజయలక్ష్మి పిక్చర్స్, పాలకొల్లు రిలీజు త్రూ ఎస్.కె.ఆర్. ఫిలిం, పాలకొల్లు. *తూర్పుగోదావరి: చంద్రమౌళి మూవీస్, రాజమండ్రి రిలీజు త్రూ సుర్యా ఫిలింస్, రాజమండ్రి. *శ్రీకాకుళం, విశాఖ: నాయుడు ఫిలిం, విశాఖపట్నం. *నెల్లూరు: సుందరం మూవీస్, మద్రాస్ రిలీజు త్రూ శాంతి పిక్చర్స్, నెల్లూరు *కడప: గణేష్ ఫిలిం ఎక్స్‌ఛేంజ్ సుంకేసుల. *కడపజిల్లా- డిఫిలింస్, కడప. *నైజాం: పెద్దపల్లి హాల్ & పరిషదంధ్ర కంబైన్స్, ఖమ్మం రిలీజు త్రూ ఉషా ఫిలింస్, సికింద్రాబాద్ *కర్ణాటకస్టేట్ ఎంటర్‌ప్రైజెస్, బెంగుళూరు.

కృష్ణా గుంటూరు, వెస్ట్ గోదావరి జిల్లాలకు, నైజాం ఏరియాకు రిలీజు రైట్ హోల్డర్స్ : విశ్వనాథ్ ఎంటర్ ప్రైజెస్, తాడిపత్రి.
★ వెస్ట్ గోదావరిజిల్లా : విశ్వనాథ్ ఎంటర్ ప్రైజెస్, తాడిపత్రి త్రూ ఉషాపిక్చర్స్, ఏలూరు. ★ రాయలసీమ : జనతా పిక్చర్స్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

నేడే విడుదల!
ఉదయం ఆటతో
• భారత ప్రభుత్వంచే రజత కమలం!
• ఆంధ్ర ప్రభుత్వంచే కాంస్య నంది!
• కార్లోవీ-వరి ఇంటర్నేషనల్ అవార్డు!
• ఐర్లాండ్ వారి కార్క్ అవార్డు!
• లండన్ చలన చిత్రోత్సవాలలో ప్రదర్శన!
చంద్రోదయ ఆర్ట్ ఫిలింస్ చిత్రం
మృణాల్ సేన్ దర్శకత్వంలో
పి.కోదండరామిరెడ్డి సమర్పించు
ఒక ఊరి కథ
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత అల్లారెడ్డి పరంధామరెడ్డి
సంగీతం విజయరాఘవరావు
కెమెరా కె.కె.మహాజన్
నవయుగ
టికెట్ రూపాయి రూపాయిన్నర
VEEKAY